ప్రతి అక్షరం - ప్రజల కోసం

# రోమింగ్ న్యూస్

తెలుగు దినపత్రిక

యాదాద్రి భువనగిరి

పేజీలు : 8
సంపుటి : 3
సంచిక : 184

మంగళవారం 7 జనవరి 2025 | చీఫ్ ఎడిటర్ : గొట్టిపర్తి భాస్కర్ | HYDERABAD, KARIMNAGAR, KHAMMAM, NALGONDA, NIZAMABAD, WARANGAL, MAHABUBNAGAR.RANGAREDDY, MEDAK, ADILABAD

## భారతీయ ఆటగాళ్లపై ప్లేస్‌పై సర్వత్రా చర్చ



07



## 3.35 కోట్లు

ఇది తెలంగాణ ఓటర్ల సంఖ్య

జాబితా విడుదల చేసిన ఎన్నికల సంఘం

మొత్తం 3,35,27,925 మంది ఓటర్లు

1,66,41,489 పురుషులు 1,68,67,735 మహిళలు

02



## భారత్‌తో కలిసి పనిచేస్తాం

- ప్రధాని మోడీతో సత్యనాదెళ్ల భేటీ

03



03

### కారులో ఇద్దరు సజీవదహనం

ప్రేమజంటగా గుర్తించిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నట్లు వెల్లడి



02

### బస్తర్‌లో జర్నలిస్టు హత్య

హైదరాబాద్‌లో నిందితుడి అరెస్టు



03

### బీఆర్ఎస్ శకం ముగిసింది

- వచ్చే ఎన్నికల నాటికి కనుమరుగు
- పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ జోస్యం



# కేంద్రం సహకరిస్తే ట్రిలియన్ ఎకనామి

తెలంగాణకు డ్రైపోర్టు ఇవ్వండి



- ట్రిపుల్‌ఆర్, మెట్రో విస్తరణకు సహకరించండి
- అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతులు ఇవ్వండి
- ప్రధాని మోదీకి సీఎం రేవంత్‌రెడ్డి వినతి
- రైల్వే టెర్మినల్‌పూర్తి చేసినందుకు ధన్యవాదాలు

హైదరాబాద్, రోమింగ్‌న్యూస్: కేంద్ర ప్రభుత్వం సహకరిస్తే తెలంగాణ ట్రిలియ న్ ఎకానమీ సాధిస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. సోమ వారం చర్లపల్లి టెర్మినల్‌ను ప్రదాన మంత్రి నరేంద్ర మోడీ వర్చువల్ గా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వర్చువల్ గా పాల్గొన్నా సిఎం రేవం త్.. ప్రధాని మోడీకి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లా డిన రేవంత్.. డ్రైపోర్టు ఇవ్వాలని ప్రధానిని కోరుతున్నాని అన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఆర్ఆర్ఆర్, మెట్రో రైలు విస్తరణకు సహకరించాలని విజ్ఞప్తి చేస్తున్నానన్నారు.

మిగతా 2 లో

## మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా..

- అసదుద్దీన్‌తో కలవాల్సి వస్తే కలుస్తా
- ఓల్డ్ సిటీ కాదు..ఒరిజనల్ సిటీ అన్న రేవంత్

02

## త్వరలో బుల్లెట్ ట్రైన్ కల సాకారం

ప్రధాని మోదీ 03

## హెచ్ఎంపీవీ గుబులు

### బెంగళూరులో ఇద్దరు చిన్నారులకు పాజిటివ్




- చైనా విజృంభణతో భారత్‌అప్రమత్తం
- శ్వాసకోశ వ్యాధులలా ఉంటుందని వెల్లడి
- ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్న కేంద్ర ఆరోగ్య శాఖ
- కోవిడ్ ప్రొటోకాల్ పాటించాలన్న రాష్ట్ర ఆరోగ్యశాఖ సూచన

### భయపడాల్సిన పనిలేదు



04

### మోహన్‌బాబు ముందస్తు బెయిల్ కేసు

- గురువారానికి వాయిదా వేసిన ధర్మాసనం

.. వివరాలు 2లో



# 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు

- సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తాం
- వరంగల్‌లో ఎలక్ట్రిక్ బస్సులకు మంత్రుల ప్రారంభం
- ఓరుగల్లును అభివృద్ధి చేస్తామన్న పొంగులేటి

**వరంగల్, రోమింగ్‌న్యూస్:** రాబోయే నాలుగేళ్లలో 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు కట్టిస్తాం అని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. అన్ని మండలాల్లో మోడల్ ఇందిరమ్మ గృహాలు యుద్ధప్రాతిపదికన పూర్తి చేస్తాం. సంక్రాంతికి ఇందిరమ్మ ఇళ్లు శాంక్షన్ చేస్తాం అన్నారు. ప్రజల వద్దకే ప్రభుత్వాన్ని పంపించాం. 80 లక్షల మంది ఇందిరమ్మ గృహాల కోసం దరఖాస్తు చేసుకున్నారు. వాటిని స్క్రూటినీ చేసి పార్టీలు, కులాలు, మతాలకు అతీతంగా లబ్దిదారులకు అందిస్తాం అని అన్నారు. దరఖాస్తు చేసుకోని వారు భయపడాల్సిన పనిలేదు. ఇందిరమ్మ గృహాలు అనేది నిరంతర ప్రక్రియ, అర్హులకు తప్పకుండా

మిగతా 2 లో





## ఛత్తీస్‌ఘడ్‌లో పేలిన మందుపాతర

- తొమ్మిదిమంది భద్రతా బలగాల హతం
- మరో ఆరుగురి పరిస్థితి విషమం
- బీజాపూర్ ఆస్పత్రికి క్షతగాత్రుల తరలింపు

### తప్పును ఎత్తిచూపితే.. జైలుకు పంపుతున్న ప్రభుత్వం

బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత ఫైర్

03

## తెలంగాణలో రేవంత్ రాజ్యాంగం

- లాయర్‌ను అడ్డుకోవడంపై కేటీఆర్ ఆగ్రహం



03

### కేటీఆర్ ఇంట్లో ఏసీబీ సోదాలు

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
7 జనవరి
2025





# కేంద్రం సహకరిస్తే ట్రిలియన్ ఎకానమీ

మొదటి పేజీ తరువాయి

చర్లపల్లి టెర్మినల్ ప్రజలకు ఎంతగానో ఉపయోగపడుతుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రైల్వే టెర్మినల్ పూర్తి చేసినందుకు ప్రధానికి తెలంగాణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలియజేశారు. బందర్ పోర్ట్‌కు రైల్వే లైన్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. తెలంగాణలో డ్రైపోర్ట్ ఏర్పాటు ఉపయోగకరంగా ఉంటుందన్నారు. తెలంగాణ ఫార్మా ఇండస్ట్రీకి కేరాఫ్ అడ్రస్‌గా ఉందన్నారు. ఎలక్ట్రిక్ వేహికిల్ తయారీకి అనుమతి ఇవ్వాలని కోరారు. రీజనల్ రింగ్ రోడ్డు 374 కిలోమీటర్ల నిర్మాణం జరుగుతోందని.. రీజనల్ రైల్ అవసరం కూడా ఉందన్నారు. రైల్ రింగ్‌కు అనుమతి ఇవ్వాలని కోరుతున్నట్లు తెలిపారు. వికారాబాద్ నుంచి కొడంగల్ మీదుగా కర్ణాటకకు రైల్వే లైన్ నిర్మాణానికి అనుమతి ఇవ్వాలని కోరారు. ప్రధాని కోరుకుంటున్న 5 ట్రిలియన్ ఎకానమీ సకారం కావాలంటే అన్ని రాష్ట్రాల అభివృద్ధి జరగాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం కూడా




ఇందులో భాగస్వామ్యం కావాలని కోరుకుంటుందన్నారు. డ్రైపోర్ట్ ఏర్పాటు చేస్తే రాష్ట్రాభివృద్ధికి కూడా ఉపయోగకరంగా ఉంటుందని వెల్లడించారు. 1 ట్రిలియన్ ఎకానమి కాంట్రిబ్యూట్ చేసేందుకు తమకు అవసరమైన అభివృద్ధి కార్యక్రమాలకు అనుమతి ఇవ్వాలని ప్రధాన మంత్రిని సీఎం రేవంత్ రెడ్డి కోరారు. కాగా.. సికింద్రాబాద్, నాంపల్లి, కాచిగూడ రైల్వే స్టేషన్‌లపై ఒత్తిడి తగ్గించి, నగరంలో ట్రాఫిక్ రద్దీని నివారించేందుకు నాల్గో టెర్మినల్‌గా చర్లపల్లి రూపుదిద్దుకున్న విషయం తెలిసిందే. ఆరున్నరేళ్ల కాల వ్యవధిలో దాదాపు రూ.428 కోట్లతో నిర్మితమైన ఈ టెర్మినల్ అందుబాటులోకి వస్తే శివారు ప్రాంతాలకు చెందిన ప్రయాణికులకు మరింత మెరుగైన రవాణా సౌకర్యం కలుగుతుంది. అలాగే జనవరి 7 నుంచి సికింద్రాబాద్-సిర్పూర్ కాగజ్‌నగర్- సికింద్రాబాద్ (12757-12758), గుంటూరు- సికింద్రాబాద్- గుంటూర్ ఎక్స్‌ప్రెస్ (17201-17202), సికింద్రాబాద్- సిర్పూర్ కాగజ్‌నగర్-సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్(17233-17234) రైళ్లకు చర్లపల్లిలో అదనపు స్టాపేజ్ ఏర్పాటు చేసినట్లు అధికారులు తెలిపారు. హైదరాబాద్ స్టేషన్ నుంచి చెన్నై సెంట్రల్ వెళ్లి వచ్చే రైళ్లు (12603-12604) మార్చి 7 నుంచి,. గోరఖ్‌పూర్- సికింద్రాబాద్ వెళ్లి వచ్చే రైళ్లు (12589-12590) మార్చి 12 నుంచి చర్లపల్లి టెర్మినల్ నుంచే రాకపోకలు సాగిస్తాయని అధికారులు చెప్పారు.

# 20 లక్షల ఇందిరమ్మ ఇళ్లు



మొదటి పేజీ తరువాయి

తప్పకుండా ఇస్తాం. అసంపూర్తిగా ఉన్న డబుల్ బెడ్రూం ఇళ్లను పూర్తి చేసి అందిస్తాం అని అన్నారు. ఇకపోతే ఓరుగల్లును పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పని చేస్తున్నారని రెవెన్యూ, సమాచార, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. నగరంలో భద్రకాళి ట్యాంక్ బండ్, టెక్స్ టైల్ పార్క్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం నిధులు కేటాయించినట్లు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి పొంగులేటి వెల్లడించారు. వరంగల్ రీజియన్‌కు తెలంగాణ ఆర్టీసీ కేటాయించిన 112 ఎలక్ట్రిక్ బస్సుల్లో సోమవారం 50 బస్సులను మంత్రులు పొంగులేటి, పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ ప్రారంభించారు. హనుమకొండ బాలసముద్రం హయగ్రీవాచారి గ్రౌండ్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసి బస్సులను ప్రారంభించారు. మరో 25 బస్సులను సంక్రాంతి లోపు, మిగతా వాటిని ఆ తర్వాత ప్రారంభిస్తామని పొంగులేటి తెలిపారు. అనంతరం హనుమకొండ కలెక్టరేట్‌లో అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ముగ్గురు మంత్రులూ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. 'పర్యావరణానికి హాని కలగకుండా తెలంగాణ ఆర్టీసీని బలోపేతం చేస్తున్నాం అని అన్నారు. అందుకే ఎలక్ట్రికల్ బస్సులను అందుబాటులోకి తెస్తున్నట్లు వెల్లడించారు. హైదరాబాద్‌కు ఏ టెక్నాలజీ వచ్చినా వెంటనే దాన్ని వరంగల్‌కూ తెస్తాం. ఉమ్మడి ఏపీలో 25 లక్షల ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చాం. 4.5 లక్షల గృహాలను ఇప్పుడు మొదటి విడతలో ఇస్తాం అన్నారు. రైతు భరోసాపై వేలాది మంది రైతుల అభిప్రాయాలను సేకరించిన తర్వాతే నిర్ణయం తీసుకున్నట్లు మంత్రిపొంగులేటి వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ ఎకరానికి రూ.12 వేలు చొప్పున రైతు భరోసా కింద ఇవ్వాలని నిర్ణయించాం. వ్యవసాయ యోగ్యమైన ప్రతి ఎకరాకు రైతు భరోసా ఇస్తాం. జనవరి 26 నుంచి రైతు భరోసా, రేషన్ కార్డులు అందిస్తాం. భూమిలేని అర్హులైన పేదలకు ఏటా రూ.12వేలు ఇస్తాం. బీఆర్ఎస్ చీఫ్ కేసీఆర్ ఒకవేళ 200 ఎకరాలు సాగు చేస్తే ఆయనకూ రైతు భరోసా ఇస్తాం. 25 లక్షల మంది అన్నదాతలకు రూ.2 లక్షల రుణమాఫీ చేశాం అన్నారు. సన్న వడ్లు పండించిన రైతన్నలకు రూ.500 బోనస్ ఇచ్చాం. గత ప్రభుత్వం పదేళ్లలో మర్చిపోయిన రేషన్ కార్డులను మేము ఇవ్వబోతున్నాం. ప్రజలు ఇందిరమ్మ రాజ్యంలో ఏం కోరుకున్నారో అవన్నీ నెరవేరుతాయి. పేదోడి సొమ్ము విదేశాలకు పంపించిన అక్రమార్కుడిపై చట్టప్రకారం కేసులు పెడితే ప్రతిపక్షాలు రౌడీల్లా ప్రవర్తిస్తున్నాయి. ప్రతిపక్షాల చిల్లర మాటలకు మా అభివృద్ధి పనులే సమాధానం చెప్తాయని అన్నారు.

## త్వరలో బుల్లెట్ ట్రైన్ కల సాకారం : ప్రధాని మోదీ

**హైదరాబాద్, జనవరి 6:** భారత్‌లో త్వరలోనే బుల్లెట్ ట్రైన్ కల సాకారం కానుంది అని ప్రధాని నరేంద్ర మోదీ పేర్కొన్నారు. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోందని తెలిపారు. ఆధునిక హంగులతో నిర్మితమైన చర్లపల్లి రైల్వే టెర్మినల్‌ను వర్చువల్‌గా ప్రధాని నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, కేంద్ర మంత్రులు అశ్విని వైష్ణవ్, సోమన్న, కిషన్ రెడ్డి, బండి సంజయ్, గవర్నర్ జిష్ణుదేవ్ వర్మతో పాటు పలువురు పాల్గొన్నారు. ఈ ప్రాజెక్టును 428కోట్లతో చేపట్టారు. 19 ట్రాక్‌లు, 5 లిఫ్ట్‌లు, 5 ఎస్కలేటర్లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. చర్లపల్లి రైల్వే టెర్మినల్‌తో సౌకర్యవంతమైన ప్రయాణం సాధ్యమవుతుంది. కనెక్టివిటీకి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నాం. వికసిత్ భారత్ సంకల్పంతో ముందుకు వెళ్తున్నాం. మెట్రో నెట్ వర్క్ 1000కి.మీ. పైగా పరిధి విస్తరించింది. రైల్వే ఆధునీకరణకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నాం. జమ్మూకశ్మీర్, ఒడిశా, తెలంగాణలో కొత్తగా కనెక్టివిటీకి ఏర్పాట్లు జరిగాయి. దేశ వ్యాప్తంగా అన్ని ప్రాంతాలకు కనెక్టివిటీ పెంచేలా కృషి చేస్తున్నాం. ఒక్కో అడుగు వేసుకుంటూ దేశంలో కొత్త పుంతలు తొక్కిస్తున్నాం. నాలుగు విభాగాల్లో రైల్వేలను అభివృద్ధి చేస్తున్నాం. మారుమూల ప్రాంతాల అభివృద్ధే మా లక్ష్యం. రైల్వేలో మౌలిక సదుపాయాల కల్పన అత్యాధునికంగా, శరవేగంగా జరుగుతోంది. వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌లో స్లీపర్ సౌకర్యాలు కల్పించాం. త్వరలోనే భారత్‌లో బుల్లెట్ ట్రైన్ కల సాకారం అవుతుంది. గడిచిన పదేండ్లలో 30 వేల కిలోమీటర్ల రైల్వే లైన్లను నిర్మించాం. భారత రైల్వేలకు బెంచ్ మార్క్ క్రియేట్ చేస్తున్నాం.

దశాబ్ద కాలంలో రైల్వే కొత్తరూపం సంతరించుకుంది. రైల్వే ఆధునికీకరణ దేశం ముఖచిత్రాన్నే మారుస్తోంది అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు.

# ఛత్తీస్‌ఘడ్‌లో పేలిన మందుపాతర



**రాయపూర్, జనవరి 6:** ఛత్తీస్‌గఢ్‌లోని సుకుమా జిల్లాలో మావోయిస్టులు ఘాతుకానికి పాల్పడ్డారు. కుత్రు అటవీ ప్రాంతంలో భద్రతాబలగాలు ప్రయాణిస్తున్న వాహనాన్ని మందుపాతర పెట్టి పేల్చివేశారు. ఈ ఘటనలో 9 మంది జవాన్లు మృతి చెందగా.. పలువురికి గాయాలయ్యాయి. ఐఈడీ పేలిన సమయంలో వ్యాన్‌లో 15 మంది జవాన్లు ఉన్నట్లు సమాచారం. క్షతగాత్రులను బీజాపూర్ జిల్లా ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. పెట్రోలింగ్‌లో భాగంగా ఉదయం జవాన్లు కుత్రు అటవీ ప్రాంతంలో ప్రయాణిస్తుండగా.. వారిని లక్ష్యంగా చేసుకొని మావోయిస్టులు ఐఈడీ పేల్చివేశారు. గతకొన్నాళ్లుగా ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్, సుకుమా జిల్లాల్లో మావోయిస్టుల కదలికలు పెరుగుతున్నాయి. ఈ క్రమంలో పోలీసులు, మావోయిస్టుల మధ్య తరచూ కాల్పులు చోటు చేసుకుంటున్నాయి. శనివారం అర్ధరాత్రి ఛత్తీస్‌గఢ్ లోని బస్తర్ ప్రాంతంలో భద్రతా దళాలు, మావోయిస్టులకు మధ్య జరిగిన కాల్పుల్లో నలుగురు మావోయిస్టులు మృతి చెందగా..ఓ కానిస్టేబుల్ ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో సోమవారం భద్రతా దళాలు మావోయిస్టుల కోసం గాలిస్తున్న సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. ఛత్తీస్‌గఢ్ దండకారణ్యం నెత్తురోడుతోంది. తాజాగా.. మావోయిస్టుల ఘతుకానికి తొమ్మిది మంది జవాన్లు మరణించారు. ఈ దారుణ ఘటన ఛత్తీస్‌గఢ్‌లోని బీజాపూర్‌లో చోటుచేసుకుంది.. మావోయిస్టులు భద్రతా బలగాల వాహనాన్ని మందుపాతరతో పేల్చేశారు. ఈ ఘటనలో తొమ్మిది మంది జవాన్లు మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. మందుపాతర పేలుడులో 9 మంది మరణించగా.. ఆరుగురికి గాయాలయ్యాయని పోలీసులు తెలిపారు.. ముగ్గురి పరిస్థితి విషమంగా ఉందని స్థానిక పోలీసు అధికారులు తెలిపారు.. మరణించిన తొమ్మిది మందిలో ఎనిమిది మంది దంతెవాడ డిస్ట్రిక్ట్ రిజర్వ్ గార్డ్ జవాన్లు, ఒక డ్రైవర్ ఉన్నారు. దంతేవాడ, నారాయణపూర్-బీజాపూర్ జిల్లాల నుంచి బృందాలు పాల్గొన్న జాయింట్ ఆపరేషన్ తర్వాత సిబ్బంది తిరిగి వస్తున్నారని, ఈ సమయంలో ఈ ఘటన చోటుచేసుకుందని బస్తర్ ఎఈ తెలిపారు. దివారం బస్తర్ ప్రాంతంలో భద్రతా బలగాలతో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఐదుగురు మరణించారు. ఆదివారం 4 మృతదేహాలను స్వాధీనం చేసుకోగా.. సోమవారం మరో మృతదేహాన్ని స్వాధీనం చేసుకున్నారు.. ఈ ఎన్కౌంటర్ నారాయణపూర్ -దంతేవాడ జిల్లాల సరిహద్దు వెంబడి దక్షిణ అబుజ్‌మాడ్‌లోని అటవీ ప్రాంతంలో శనివారం సాయంత్రం జరిగింది.

# మోహన్‌బాబు ముందస్తు బెయిల్ కేసు

**న్యూఢిల్లీ,జనవరి 6:** జర్నలిస్టుపై దాడి కేసులో సినీ నటుడు మోహన్ బాబు ముందస్తు బెయిల్ పిటిషన్ విచారణను అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు వాయిదా వేసింది. సోమవారం మోహన్ బాబు బెయిల్ పిటిషన్‌పై జస్టిస్ సుధాంశు దులియా, జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా ధర్మాసనం విచారణ చేపట్టింది. అయితే సీనియర్ న్యాయవాది ముకుల్ రోహత్గీ అందుబాటులో లేకపోవడంతో మోహన్ బాబు తరఫు న్యాయవాది ధర్మాసనాన్ని పాస్ ఓవర్ కోరారు. అయితే ఇందుకు న్యాయమూర్తులు అంగీకరించ లేదు. దీంతో కేసు విచారణను గురువారానికి వాయిదా వేశారు. కొద్దిసేపటి తర్వాత సుప్రీంకోర్టు వద్దకు ముకుల్ రోహత్గీ చేరుకున్నారు. బెయిల్ పిటిషన్‌పై విచారణ చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనికి ససేమిరా అన్న ధర్మాసనం.. గురువారానికి కేసు విచారణను వాయిదా వేసినట్లు తెలిపింది. గత సంవత్సరాంతంలో మంచు మోహన్ బాబు ఫ్యామిలీలో వివాదం చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటన రెండు తెలుగు రాష్ట్రాల్లో పెను సంచలనం సృష్టించింది. ఆస్తి పంపకాల్లో తేడాలు రావడంతో మంచు మనోజ్, మోహన్ బాబు మధ్య వివాదం చెలరేగింది. ఈ వివాదంలో మోహన్ బాబు, విష్ణు ఒక సైడ్ ఉండగా.. మనోజ్ మాత్రం మరో సైడ్ అయిపోయారు. ఈ నేపథ్యంలో విష్ణు, మనోజ్ మధ్య తీవ్ర గొడవలు చోటు చేసుకున్నాయి. ఇద్దరూ పెద్దఎత్తున బౌన్సర్ల పెట్టి మరీ ఘర్షణకు దిగారు. అయితే డిసెంబర్ 10వ తేదీన హైదరాబాద్ జల్‌పల్లిలోని తన నివాసంలోకి మనోజ్‌ను రానీయకుండా మోహన్ బాబు ఆపేశారు. అదే ఇంట్లో తన కుమార్తె ఉండడంతో మనోజ్ పెద్దఎత్తున తన అనుచరులు, జర్నలిస్టులతో ఇంట్లోకి ప్రవేశించేందుకు యత్నించారు. గేట్లు బద్దలు కొట్టి మరీ లోపలికి వెళ్లారు. గేట్లు బద్దలు కొట్టుకుని మనోజ్ ప్రవేశించడంతో మోహన్ బాబు ఇంటి నుంచి బయటకు వచ్చారు. ఇదే సమయంలో ఓ టీవీ ఛానల్‌కు చెందిన జర్నలిస్టు ఆయన్ను ప్రశ్నించేందుకు ప్రయత్నించారు. దీంతో ఆగ్రహించిన మోహన్ బాబు.. రిపోర్టర్ వద్ద ఉన్న మైక్ లాక్కొని అతడిపైనే దాడి చేశారు. దీంతో జర్నలిస్టు తలకు తీవ్రగాయాలు అయ్యాయి. ఘటనపై బాధితుడు పోలీసులను ఆశ్రయించాడు. ఫిర్యాదు స్వీకరించిన పోలీసులు హత్యాయత్నం కేసు నమోదు చేశారు. అయితే పోలీసులు తనను అరెస్టు చేయకుండా ఆదే చాలంటూ తెలంగాణ హైకోర్టును మోహన్ బాబు ఆశ్రయించారు. విచారణ చేపట్టిన న్యాయస్థానం అతని పిటిషన్‌ను కొట్టివేసింది. దీన్ని సవాల్ చేస్తూ సుప్రీంకోర్టును మోహన్ బాబు ఆశ్రయించారు. కాగా, ఇవాళ జరగాల్సిన విచారణను అత్యున్నత న్యాయస్థానం గురువారానికి వాయిదా వేసింది.

# బస్తర్‌లో జర్నలిస్టు హత్య..



**హైదరాబాద్, జనవరి 6:** ఛత్తీస్‌ఘఢ్‌లోని బస్తర్ జిల్లాలో జరిగిన జర్నలిస్టు ముకేశ్ మర్డర్ కేసుతో లింకున్న వ్యక్తిని హైదరాబాద్‌లో అరెస్టు చేశారు. ఆ హత్య కేసులో అతన్ని ముఖ్య అనుమానితుడిగా భావిస్తున్నారు. బీజాపూర్ పోలీసు శాఖకు చెందిన సిట్ బృందం అతన్ని అరెస్టు చేసింది. సురేశ్ చంద్రాకర్ సోదరులైన రితేశ్ చంద్రాకర్, దినేశ్ చంద్రాకర్, మహేంద్రను అరెస్టు చేసినట్లు బస్తర్ పోలీసులు తెలిపారు. రితేశ్‌ను రాయ్‌పూర్‌లో.. దినేశ్, మహేంద్రలను బీజాపూర్‌లో అరెస్టు చేశారు. హైదరాబాద్‌లో మరింత లోతుగా గాలింపు చేస్తున్నామన్నారు. జర్నలిస్టు ముకేశ్ చంద్రాకర్ మర్డర్ కేసులో పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు సురేశ్‌ను అరెస్టు చేసినట్లు బీజాపూర్ సిట్ ఇంచార్జ్ మయాంక్ గురుజార్ తెలిపారు. హైదరాబాద్‌లో ఆదివారం రాత్రి అరెస్టు చేసినట్లు చెప్పారు.

## తెలంగాణ ఓటర్ల జాబితా విడుదల

**హైదరాబాద్:** తెలంగాణలో సవరించిన ఓటరు జాబితాను రాష్ట్ర ఎన్నికల సంఘం సోమవారం విడుదల చేసింది. జాబితా ప్రకారం.. రాష్ట్రంలో మొత్తంగా 3,35,27,925 మంది ఓటర్లు ఉన్నారు. అందులో 1,66,41,489 మంది పురుషులు, 1,68,67,735 మంది మహిళలు ఉన్నారు. 2,829 మంది థర్డ్ జెండర్ ఓటర్లు ఉన్నారు. ఇందులో 18 నుంచి 19 సంవత్సరాల వయస్సు ఉన్న ఓటర్లు 5,45,026 మంది... 85 సంవత్సరాల పైబడిన వారు 2,22,091 మంది ఉన్నారు. ఎన్నారై ఓటర్లు 3,591... ప్రత్యేక ప్రతిభావంతులు 5,26,993 మంది ఉన్నారు. ఇక శేరిలింగంపల్లిలో అత్యధికంగా 7,65,982 మంది ఓటర్లు ఉండగా, భద్రాచలంలో 1,54,134 మంది ఓటర్లు ఉన్నారు.

## మోడీతో కొట్లాడాల్సి వస్తే

# కొట్లాడతా..

### అసదుద్దీన్‌తో కలవాల్సి వస్తే కలుస్తా

### అభివృద్ధి కోసం ముందుకు వెళ్లడమే ధ్యేయం

### ఓల్డ్ సిటీ కాదు..ఒరిజనల్ సిటీ అన్న రేవంత్

### రెండో అతిపెద్ద ఫ్లై ఓవర్‌కు ప్రారంభోత్సవం

**హైదరాబాద్,జనవరి6 :** ప్రధాని మోడీతో కొట్లాడి హైదరాబాద్ ఓల్డ్ సిటీకి మెట్రో రైలును తీసుకొచ్చినట్లు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ఇది ఓల్డ్ సిటీ కాదని ఒరిజనల్ సిటీ అన్నారు. అవసరమైతే అభివృద్ధి కోసం ఎంపి అసదుద్దీన్ ఓవైసీతో కూడా కలుస్తానని అన్నారు. ఆరాంఘర్-జూపార్క్ ఫ్లైఓవర్‌ను ముఖ్యమంత్రి ప్రారంభించారు. దీనికి దివంగత మాజీ ప్రధాని డాక్టర్ మన్మోహన్ సింగ్ పేరు పెట్టినట్లు సీఎం రేవంత్‌రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడారు. మోడీతో కొట్లాడాల్సి వస్తే కొట్లాడతా.. అసదుద్దీన్‌తో కలవాల్సి వస్తే కలుస్తామని తెలిపారు. అభివృద్ధి కోసం మోడీని అనేక విసయాలు కోరామని అన్నారు. తాను ఎంపిగా ఉన్నప్పుడే చర్లపల్లి విస్తరణకు పట్టుబట్టానని అన్నారు. ఓల్డ్ సిటీకి మెట్రో ఇవ్వాలని ప్రధానిని కోరామని అన్నారు. అభివృద్ధి కోసం ఎవరితోనైనా పోరాడుతామని అన్నారు. అప్పట్లో దివంగత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ హయాంలో హైదరాబాద్‌లో పీవీ ఎక్స్‌ప్రెస్ అతిపెద్ద ఫ్లై ఓవర్ నిర్మించారని.. ఇప్పుడు అదే తరహాలో తెలంగాణ ఏర్పడ్డాక రెండో అతి పెద్ద ఫ్లై ఓవర్ నిర్మించుకున్నట్లు వెల్లడించారు. మనకు మనమే సాటి అని చెప్పుకోవడానికి ఇదొక్కటి చాలు అనితెలిపారు. 'హైదరాబాద్ నగర అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం. మెట్రో రైలు, రోడ్ల విస్తరణ, శాంతి భద్రతల పరిరక్షణ, నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించడం ప్రాధాన్యతగా పెట్టుకున్నాం. ఫ్లై ఓవర్ ప్రారంభంతో పాటు సీవరేజ్ పనులు ప్రారంభించాం. మూసీ నదిని పునరుజీవింపజేయాల్సిన అవసరం ఉంది. హైదరాబాద్‌కు గోదావరి జలాలు తీసుకురావాల్సిన అవసరం ఉంది. నిజాం కాలంలో కాలంలో నిర్మించిన ఉస్మాన్, హిమాయత్ సాగర్‌లను నిర్మించి తాగునీటి సమస్యలు లేకుండా చేశారు. హైదరాబాద్ లేక్ సిటీగా ఉండేది. నిజాం చేసిన అభివృద్ధిని కాపాడుకుంటే ప్రపంచంలో హైదరాబాద్ బెస్ట్ నగరంగా ఉండేది. చిన్న వర్షం వచ్చినా ట్రాఫిక్, వరదలు వచ్చే పరిస్థితి ఏర్పడింది. అక్బరుద్దీన్ చిన్నప్పటి స్నేహితుడు. హైదరాబాద్ డెవలప్‌మెంట్ కోసం ఎంఐఎం, కాంగ్రెస్ పార్టీలు కలిసి పని చేస్తాయి. చర్లపల్లి టెర్మినల్ స్టేషన్ ప్రారంభ సమయంలో మోడీతో మాట్లాడాను. హైదరాబాద్ మెట్రో విస్తరణ కోసం సహకరించాలని కోరాం. ప్రధాని, మేము వేర్వేరు పార్టీల్లో ఉన్న కూడా నగర అభివృద్ధి కోసం, పనుల కోసం మాట్లాడాను. రీజినల్ రింగ్ రోడ్ ఏర్పడితే మరింత డెవలప్ అవుతుంది. రీజినల్ రింగ్ రోడ్‌కు కలిపి రీజినల్ రింగ్ రైల్ కూడా కావాలని ప్రధాని కోరాను.' అని రేవంత్‌రెడ్డి తెలిపారు. 'మీర్ ఆలం చెరువుపై కేబుల్ బ్రిడ్జి నిర్మిస్తాం. ఓల్డ్ సిటి అభివృద్ధికి అక్బరుద్దీన్ అడిగిన పనులన్నింటికీ డబ్బులు మంజూరు చేసే బాధ్యత నాది. ఓల్డ్ సిటీలో గల్లీ గల్లీ నాకు తెలుసు. ఉస్మానియా హాస్పిటల్ నిర్మాణాన్ని త్వరగా పూర్తి చేస్తాం. గత ప్రభుత్వం శంషాబాద్‌కు మెట్రో రైలును గచ్చిబౌలి నుంచి తీసుకువెళ్లాలని ప్రతిపాదించింది.. కానీ మేము ఓల్డ్ సిటీ నుంచి మెట్రో శంషాబాద్‌కు తీసుకెళ్తున్నాం.' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఈ కార్యమంలో మంత్రి శ్రీదర్ బాబు తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్ ఓల్డ్ సిటీలో ఐటీ టవర్స్ నిర్మిస్తామని మంత్రి శ్రీధర్ బాబు అన్నారు. కార్యక్రమంలో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. హైదరాబాద్ అనగానే అందరికి ముందుగా ఓల్డ్ సిటీ గుర్తుకు వస్తుందని.. ఆ తరువాతే సైబరాబాద్ ఇతర ప్రాంతాలు గుర్తుకు వస్తాయన్నారు. మేము నిర్మించిన ఫ్లై ఓవర్ రేవంత్ రెడ్డి ప్రారంభిస్తున్నాడని కొందరు బీఆర్ఎస్ వాళ్లు అంటున్నారు.. కానీ మేము వచ్చిన తరువాతే సరైన సమయానికి నిధులు విడుదల చేసి పనులు పూర్తి చేశామని కౌంటర్ ఇచ్చారు. ఓల్డ్ సిటీ అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రి శ్రీధర్ బాబు హామీ ఇచ్చారు.



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
7 జనవరి
2025





# ట్రస్మా వ్యవహర్తలారా చలో పటాన్ చెరు: సాధుల మధుసూధన్

**ముఖ్యఅతిధిగా ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క హాజరు**

**హాజరుకానున్న మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి పొన్నం ప్రభాకర్ గౌడ్**

**పాలూరు ఎమ్మెల్యేలు... ఎమ్మెల్సీలు**





**పటాన్ చెరు, రోమింగ్ న్యూస్:** తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్‌మెంట్ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ బాడీ సభను పటాన్ చెరులోని ఎస్.వీ.ఆర్ గార్డెన్స్ లో ఈ నెల 8న భారీ ఎత్తున నిర్వహించేందుకు సన్నాహాలు చేస్తున్నామని రాష్ట్ర అధ్యక్షులు సాధుల మధుసూదన్, ప్రధాన కార్యదర్శి ఎన్. రమేష్ రావు, రాష్ట్ర కోశాధికారి పి. రాఘవేంద్ర రెడ్డి లు తెలిపారు. సోమవారం పఠాన్ చెరులోని ఎస్.వీ.ఆర్ గార్డెన్స్ లో ఏర్పాట్లను పర్యవేక్షించిన సందర్భంగా వారు మీడియా ప్రతినిధులతో మాట్లాడారు. ముఖ్య అతిథిగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, గౌరవ అతిథులుగా రోడ్లు, భవనాలు, సినిమా శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, ప్రత్యేక ఆహ్వానితులుగా పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, ముఖ్యమంత్రికి సలహాదారు వేమ నరేందర్ రెడ్డి,పటాన్‌చెరు ఎమ్మెల్యేజి. మహిపాల్ రెడ్డి,

వరంగల్ వెస్ట్ ఎమ్మెల్యే నైనీ రాజేందర్ రెడ్డి, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి,జె డోర్నకల్ నియోజకవర్గం ఎమ్మెల్యే. రామ్ చంద్ర నాయక్, శాసనమండలి సభ్యులు, ప్రొఫెసర్ ఎం. కోదండరాం,శాసనమండలి సభ్యులు ఏవీఎన్ రెడ్డి తదితరులు హాజరవుతారని చెప్పారు.

**కార్యక్రమం షెడ్యూల్:**

భోజనం: మధ్యాహ్నం 1:00 నుండి 2:00 గంటల వరకు

సమావేశం: మధ్యాహ్నం 2:30 నుండి సాయంత్రం 6:00 గంటల వరకు ఈ సమావేశంలో విద్య, పాఠశాల నిర్వహణ, మరియు తెలంగాణలోని విద్యా రంగంపై ప్రభావం చూపుతున్న విధానాలపై ప్రధానమైన చర్చలు జరుగనున్నాయి. విద్యా వ్యవస్థను మరింత బలోపేతం చేయడానికి ఈ సమావేశంలో అనేక కీలక నిర్ణయాలు తీసుకోనున్నారు. ఈ సమావేశంలో ట్రస్మా సలహాదారులు కోమటిరెడ్డి గోపాల్ రెడ్డి, రాష్ట్ర నాయకులు పల్లె వినయ్ కుమార్ గౌడ్, ఉమామహేశ్వరరావు, గుల్షన్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుభరోసాపై ప్రభుత్వం మాట మార్చింది

**బీఆర్ఎస్ పార్టీ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య**




యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: రైతుభరోసాపై ప్రభుత్వం మాట మార్చిందని యాదగిరిగుట్ట మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు కర్రె వెంకటయ్య విమర్శించారు. రైతన్నకు మద్దతుగా మంగళవారం యాదగిరిగుట్ట పట్టణంలో నిర్వహించే నిరసన ర్యాలీ, ధర్నా కార్యక్రమానికి రైతులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీగా తరలివచ్చి సక్సెస్ చేయాలని పిలుపునిచ్చారు. సోమవారం యాదగిరిగుట్టలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. రైతు భరోసా కింద ఏడాదికి ఎకరానికి రూ.15 వేల పంట సాయం ఇస్తామని ఎన్నికల సమయంలో హామీనిచ్చి, నేడు మాట మార్చి కేవలం రూ.12 వేల ఇస్తామనడం ప్రభుత్వ చేతగానితనానికి నిదర్శనమన్నారు. రైతుభరోసాపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీరు పట్ల రైతులు తీవ్ర అసంతృప్తితో ఉన్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారంటీల పరిస్థితేంటని.? ఎవరిని మోసం చేసేందుకు హామీలిచ్చారో చెప్పాలన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో గట్టెక్కేందుకు మాత్రమే రైతుభరోసా నిర్ణయం తీసుకుందని ఎద్దేవా చేశారు. రైతు భరోసాపై స్పష్టమైన హామీ ఇవ్వకుంటే కాంగ్రెస్ నేతలను ఎక్కడికక్కడే అడ్డుకుంటామని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో పార్టీ శ్రేణులు భారీ ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు మిట్ట వెంకటయ్య, పట్టణ సెక్రటరి జనరల్ పాపట్ల నరహరి, నాయకులు గుండ్లపల్లి వెంకటేశ్ గౌడ్, ఆరే శ్రీదర్ గౌడ్, కాంటేకర్ పవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రత ప్రతి ఒక్కరికి కర్తవ్యం

**భువనగిరి ఎం.వీ.ఐ ఆనంద్ శ్యాంప్రసాద్**




భువనగిరి, రోమింగ్ న్యూస్: ప్రయాణ సమయంలో రోడ్డు భద్రతను పాటించడం ప్రతి ఒక్కరి కర్తవ్యం అని భువనగిరి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఆనంద్ శ్యాంప్రసాద్ అన్నారు. భువనగిరి జిల్లా కేంద్రంలోని రవాణా శాఖ కార్యాలయంలో సోమవారం ఏర్పాటు చేసిన రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. ఈ కార్యక్రమానికి ఆర్టీవో సాయికృష్ణ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు భద్రతా చర్యలు రోడ్డు వినియోగదారులు మరణించడం లేదా తీవ్రంగా గాయపడకుండా నిరోధించడానికి రూపొందించబడ్డాయని చెప్పారు. ప్రయాణ సమయంలో రోడ్డు భద్రతను నిర్వహించడం ప్రయాణికులతో పాటు అధికారులు కూడా అత్యంత గట్టి ప్రాధాన్యతను ఇస్తున్నారని చెప్పారు. రహదారి భద్రత గురించి మాట్లాడుకోవడం కాదు... చేతుల్లో చూపించాలని చెప్పారు. ద్విచక్ర వాహనాల డ్రైవర్లు లేదా రైడర్లు ఖచ్చితంగా జాగ్రత్తగా డ్రైవింగ్ చేయాలని చెప్పారు. బాధ్యతాయుతమైన రహదారి వినియోగదారు బాధ్యతగా తీసుకున్నప్పుడే రోడ్డు భద్రత పటిష్టమవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. రోడ్డు భద్రత వల్ల ప్రతి ఒక్కరికి ఎంతో మేలు కలుగుతుందని చెప్పారు. వేలాదిమంది ప్రజలు రోడ్డు ప్రమాదాలలో మరణిస్తున్నారని, లేదా తీవ్రంగా గాయపడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఎట్టి పరిస్థితుల్లోనూ మద్యం సేవించిన తర్వాత వాహనాలు నడపరాదని ఆయన సూచించారు. మైనర్లకు వాహనాలు ఇవ్వరాదన్నారు.

## టూరిస్టు వెహికల్ ముందు ఖడ్గమృగం

**పడిపోయిన తల్లీకూతురు**



న్యూఢిల్లీ, జనవరి 6 : పార్క్‌లో సఫారీకి వెళ్లిన కొందరు టూరిస్ట్‌లకు భయంకరమైన అనుభవం ఎదురైంది. టూరిస్ట్ వెహికల్ నుంచి ప్రమాదవశాత్తూ తల్లీ కూతురు కిందపడిపోయారు. ఈ ఘటనలో వారిద్దరూ తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. అస్సాం రాష్ట్రంలోని కాజీరంగ్ నేషనల్ పార్క్‌లో ఎన్నో అడవి జంతువులుంటాయి. అందులో ముఖ్యంగా ఒక కొమ్ము కలిగిన ఖడ్గమృగాలు చాలా ప్రత్యేకం. దేశంలోకెల్లా ఈ ఖడ్గమృగాలు కాజీరంగ్ పార్క్ లో తప్ప మరెక్కడా లేవు. చాలా అరుదుగా కనిపించే ఈ ఖడ్గమృగాలను చూసేందుకు దేశంలోని పలు ప్రాంతాల నుంచి పర్యాటకులు తరలివస్తుంటారు. అలా సఫారీకి వెళ్లిన తల్లీ కూతురికి ఊహించని అనుభవం ఎదురైంది. పర్యాటకులతో మూడు జీపులు ఒంటి కొమ్ము ఖడ్గమృగాలు ఉన్న చోటుకు రైడ్‌కు వెళ్లాయి. ఈ క్రమంలో రెండు వెహికల్స్ రైట్ తీసుకుంటుండగా.. ఓ జీపులోని తల్లీ కూతురు ఒక్కసారిగా రోడ్డుపైకి ఎగిరి పడ్డారు. ఖడ్గమృగం ముందు పడిపోయారు. ఇంతలో వారికి సమీపంలో ఉన్న మరో రినో మూడో జీపువైపుకు దూసుకెళ్లింది. ఈ ఘటనలో ఆ తల్లీ కూతురు తృటిలో తప్పించుకుని ప్రాణాలతో బయటపడ్డారు. ఇందుకు సంబంధించిన షాకింగ్ వీడియో ప్రస్తుతం వైరల్ అవుతోంది.

## టీటీడీ లైసన్ ఆఫీసర్ జీతం గుట్ట ఆలయం చెల్లించాలనడం విడ్డూరం

**ప్రభుత్వ ఉత్తర్వులను రద్దు చేయకుంటే ఎండోమెంట్ ఆఫీస్ ను ముట్టడిస్తాం**

**బీజేపీ జిల్లా కార్యదర్శి అచ్చయ్య, యాదగిరిగుట్ట అధ్యక్షుడు ప్రవీణ్**




యాదగిరిగుట్ట, రోమింగ్ న్యూస్: తిరుమల తిరుపతి దేవస్థానంలో రాష్ట్ర ప్రభుత్వం క్రియేట్ చేసిన స్పెషల్ ఆఫీసర్(లైసన్ ఆఫీసర్) పోస్టుకు యాదగిరిగుట్ట దేవస్థానం జీతం చెల్లించాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేయడం విడ్డూరంగా ఉందని బీజేపీ జిల్లా కార్యదర్శి కాదూరి అచ్చయ్య, యాదగిరిగుట్ట అధ్యక్షుడు కర్రె ప్రవీణ్, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ అన్నారు. సోమవారం యాదగిరిగుట్టలోని బీజేపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడారు. టీటీడీలో రాష్ట్ర ప్రభుత్వం గణేష్ కుమార్ అనే వ్యక్తిని రెండేళ్ల పాటు లైసన్ ఆఫీసర్ గా నియమించిందని, అతనికి ప్రతి నెలా రూ.1 లక్ష జీతం యాదగిరిగుట్ట దేవస్థానం చెల్లించాలని ప్రభుత్వం జీవో రిలీజ్ చేయడమేంటని ప్రశ్నించారు. ప్రభుత్వం క్రియేట్ చేసిన 'స్పెషలాఫీసర్ ఆన్ డ్యూటీ' పోస్టుకు ప్రభుత్వమే ఖర్చు భరించాలని, కానీ యాదగిరిగుట్ట దేవస్థానం చెల్లించాలనడం సరైంది కాదన్నారు. భక్తుల కానుకతో యాదగిరిగుట్ట ఆలయానికి సమకూరే ఆదాయాన్ని తిరిగి భక్తులకు మౌలిక సదుపాయాలు కల్పించడానికి మాత్రమే ఖర్చు చేయాలని సూచించారు. అంతేతప్ప ఆలయ ఆదాయాన్ని ఆలయ అభివృద్ధికి కాకుండా ప్రభుత్వ అవసరాలకు ఖర్చు చేయడం కరెక్ట్ కాదన్నారు. ఆలయాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించాల్సిన ప్రభుత్వమే విచిత్రంగా దేవస్థాన డబ్బులను తీసుకుంటూ ఆలయ ఖజానాకు గండి కొడుతోందని మండిపడ్డారు. దేవస్థాన ఆస్తులతో దత్తత తీసుకున్న ఆలయాలను అభివృద్ధి చేయడం పక్కనపెట్టి సర్కార్ అవసరాల కోసం ప్రభుత్వం దుర్వినియోగం చేస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వం క్రియేట్ చేసిన పోస్టుకు ప్రభుత్వమే ఖర్చు భరించాలన్నారు. టీటీడీ స్పెషల్ ఆఫీసర్ పోస్టు కోసం ప్రభుత్వం జారీ చేసిన జీవోను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేసి ఎండోమెంట్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వారితో పాటు బీజేపీ మండల అధ్యక్షుడు గుంటుపల్లి సత్యం, ప్రధాన కార్యదర్శి ఆకుల చంద్రమౌళి, ఉపాధ్యక్షుడు బంగారపు మల్లేష్ గౌడ్, పట్టణ ఓబీసీ అధ్యక్షుడు నరేష్, సీనియర్ నాయకులు బెలిదే అశోక్, లెంకలపల్లి శ్రీనివాస్, మండల నాయకులు వీరేష్, వాల్మీకి, అజయ్, కర్ణ, శివ, శ్రీకాంత్ తదితరులు ఉన్నారు.

## ఇంజిన్‌లో మంటలు.. తప్పిన పెను ప్రమాదం

న్యూఢిల్లీ,జనవరి 6 : నేపాల్‌లో ఓ విమానానికి పెను ప్రమాదం తప్పింది. బుద్ధ ఎయిర్‌లైన్స్‌కు చెందిన విమానంఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. దీంతో విమానాన్ని కాఠ్‌మాండూ ఎయిర్‌పోర్ట్‌లో అత్యవసరంగా ల్యాండ్ చేశారు. బుద్ధ ఎయిర్‌లైన్స్ విమానం సోమవారం సిబ్బంది సహా మొత్తం 76 మంది ప్రయాణికులతో నేపాల్ రాజధాని కాఠ్‌మాండూలోని త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి భద్రాపూర్‌కు బయల్దేరింది. అయితే, విమానం గాల్లోకి ఎగిరిన కాసేపటికే సాంకేతిక సమస్య తలెత్తింది. ఎడమవైపు ఇంజిన్‌లో మంటలు చెలరేగాయి. అప్రమత్తమైన పైలట్ ఈ విషయాన్ని వెంటనే అధికారులకు తెలియజేశారు. అనంతరం విమానాన్ని త్రిభువన్ ఎయిర్‌పోర్ట్‌కు మళ్లించి అక్కడ సేఫ్‌గా ల్యాండ్ చేశారు. దీంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ సమస్యపై ఎయిర్‌లైన్స్ స్పందించింది. విమానం ఇంజిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తినట్లు వివరించింది. 'ఇంజిన్‌లో సాంకేతిక సమస్య తలెత్తింది. దీంతో విమానాన్ని తిరిగి కాఠ్‌మాండూ ఎయిర్‌పోర్ట్‌కు మళ్లించాం. ఉదయం 11:15 గంటలకు త్రిభువన్ అంతర్జాతీయ విమానాశ్రయంలో సురక్షితంగా ల్యాండ్ అయ్యింది. మా సాంకేతిక బృందం ప్రస్తుతం విమానాన్ని తనిఖీ చేస్తోంది. మరో విమానంలో ప్రయాణికులను భద్రాపూర్‌కు పంపించేందుకు ఏర్పాట్లు చేస్తున్నాం' అని బుద్ధ ఎయిర్‌లైన్స్ ఎక్స్ వేదికగా తెలిపింది.

## రైతు భరోసాపై నాట్లు వేస్తున్న కూలీల నిరసన

**వరంగల్ డిక్లరేషన్ పత్రాలను దహనం చేసిన కూలీలు**

వనపర్తి,జనవరి 6 : రైతు భరోసాపై కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన హామీని నెరవేర్చాలని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని వర్గాల ప్రజల నుంచి ఆందోళనలు మొదలయ్యాయి. తాజాగా వనపర్తి జిల్లా పెద్దగూడెం గ్రామంలో మహిళా కూలీలు నాట్లు వేస్తున్న నిరసన వ్యక్తం చేశారు. 'రేవంత్ రెడ్డి మాటలు నమ్మి మోసపోయాం. మహిళకు రూ.2,500 ఇస్తామంటే గంప గుత్తగా ఓట్లు వేశాం. కానీ కేసీఆర్ హయాంలో వచ్చే రైతు బంధును బొందపెట్టి మానోట్లో మట్టి కొట్టారు' అని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా ఎకరానికి ?15,000 చెల్లించాలని డిమాండ్ చేశారు. సంపూర్ణ రుణమాఫీ, రైతు భరోసా ఇచ్చేవరకు పోరాటం చేస్తామని స్పష్టం చేశారు. అనంతరం పెద్దగూడెం చౌరస్తాలో రైతులు వరంగల్ డిక్లరేషన్ సాక్షిగా ఇచ్చిన హామీలను ప్రస్తావిస్తూ ఆ హామీల పత్రాలను భోగిమంటల్లో వేసి కాల్చి తమ నిరసన వ్యక్తం చేశారు.



# తప్పును ఎత్తిచూపితే..

## జైలుకు పంపుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

## బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత ఫైర్




**ఆదిలాబాద్, జనవరి 6:** కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న తప్పుడు పనులను నిలదీస్తే అక్రమంగా కేసులు బనాయించి జైలుకు పంపుతుందని బీఆర్ఎస్ నేత, ఎమ్మెల్సీ కవిత విమర్శించారు. మంగళవారం జిల్లాలోని ఇంద్రవెల్లి మండల కేంద్రంలోని అమరవీరుల స్థూపానికి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బోథ్ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొని నివాళులర్పించారు. ఆసిఫాబాద్‌లోని దేవునిగూడ గ్రామంలోని ఆదివాసీ గోండు అక్కాచెల్లెళ్ళతో ఎమ్మెల్సీ కవిత ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వారు చూపించిన ఆప్యాయతకు, అభిమానానికి కవిత హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు. అమరవీరుల స్థూపానికి నివాళులర్పించిన అనంతరం ఎమ్మెల్సీ కవిత మీడియాతో మాట్లాడారు. ప్రజల తరఫున ఎవరు తమ గళం వినిపించినా ప్రభుత్వం వారిపై తప్పుడు కేసులు పెట్టి వేధింపులకు గురిచేస్తున్నదని ఆమె మండిపడ్డారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై రేవంత్ సర్కారు ప్రతీకారేచ్ఛతో రగిలిపోతున్నదని, అందుకే ఆయనపై తప్పుడు కేసులు పెట్టి వేధిస్తున్నదని ఆరోపించారు. ప్రభుత్వం తమపై ఎన్ని అక్రమ కేసులు పెట్టినా భయపడేది లేదని ఎమ్మెల్సీ కవిత స్పష్టం చేశారు. ప్రజల హక్కుల కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతూనే ఉంటుందని అన్నారు. ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ రైతు భరోసా కింద రైతులకు ఎకరాకు రూ.15 వేలు ఇస్తామని హామీ ఇచ్చిందని, కానీ ఇప్పుడు ఆ మొత్తాన్ని రూ.12 వేలకు తగ్గించి రైతులను తీవ్ర నిరుత్సాహానికి గురిచేసిందని కవిత విమర్శించారు.

# భారత్‌తో కలిసి పనిచేస్తాం

## ప్రధాని మోడీతో సత్యనాదెళ్ల భేటీ

**న్యూఢిల్లీ,జనవరి 6 :** కృత్రిమ మేధను విస్తరించడంలో భారత్‌తో కలిసి పనిచేస్తామని మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్ల పేర్కొన్నారు. భారత్‌ను ఏఐ-ఫస్ట్‌గా రూపొందించడం కోసం పనిచేయడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రతి భారతీయుడు వీటి ప్రయోజనాలను పొందేందుకు వీలుగా తమ సేవలను విస్తరిస్తామన్నారు. ప్రధాని మోదీతో భేటీ అనంతరం ఈ మేరకు ట్వీట్ చేశారు. సత్య నాదెళ్లతో భేటీ కావడంపై ప్రధాని మోదీ స్పందించారు. టెక్నాలజీ, ఇన్నోవేషన్, ఏఐ తదితర అంశాలపై తాము చర్చించామన్నారు. భారత్‌లో మైక్రోసాఫ్ట్ విస్తరణ, పెట్టుబడుల ప్రణాళిక గురించి తెలుసుకోవడం సంతోషంగా ఉందన్నారు. ప్రధాని మోదీతో అమెరికా జాతీయ భద్రతా సలహాదారు జేక్ సలీవాన్ అయ్యారు. ఈ భేటీ గురించి ప్రధాని 'ఎక్స్' (ట్విటర్) వేదికగా షేర్ చేసుకున్నారు. భారత్- అమెరికా మధ్య సహకారం ఉన్నత శిఖరాలకు చేరిందన్నారు. 'సాంకేతికత, రక్షణ, అంతరిక్షం, బయోటెక్నాలజీ, కృతిమమేధ రంగాలు సహా.. భారత్-అమెరికాల మధ్య అంతర్జాతీయ వ్యూహాత్మక భాగస్వామ్యం ఉన్నత శిఖరాలకు చేరుకుంది. ఇరుదేశాల ప్రయోజనాలతో పాటు ప్రపంచ అభివృద్ధి కోసం భారత్- అమెరికాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నాం' అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు. అంతకుముందు, ఐఐటీ-దిల్లీలో ప్రసంగించిన జేక్ సలీవాన్.. ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, సుస్థిరతలకు భారత్- అమెరికా మధ్య సహకారం కీలకమని వ్యాఖ్యానించారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ హయాంలో అప్పటి అమెరికా అధ్యక్షుడు జార్జ్ బుష్‌తో అణు ఒప్పందం కుదిరిందని.. రెండు దశాబ్దాలు గడుస్తున్నా అది ముందుకు సాగలేదన్నారు. ప్రస్తుతం ఈ ఒప్పందాన్ని పూర్తి స్థాయిలో ముందుకు తీసుకెళ్లేందుకు అమెరికా యోచిస్తోందని తెలిపారు.



# కారులో ఇద్దరు సజీవదహనం

**హైదరాబాద్, జనవరి 6 :** హైదరాబాద్ నగర శివారు ప్రాంతం ఘట్‌కేసర్‌లో దారుణం జరిగింది. ప్రయాణిస్తున్న కారులో ప్రమాదవశాత్తూ ఇద్దరు సజీవ దహనం అయ్యారు. కారులో ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో ఇద్దరు వ్యక్తులు చిక్కుకుపోయారు. బయటకు వచ్చే అవకాశం లేకపోవడంతో సజీవ దహనం అయ్యారు. కారు నుంచి మంటలు రావడంతో స్థానికులు భారీగా గుమిగూడారు. కారులోని వ్యక్తుల ఆర్తనాదాలు విని కాపాడే ప్రయత్నం చేశారు. అయితే పెద్దఎత్తున మంటలు చెలరేగడంతో వాహనం వద్దకు వెళ్లేందుకు అవకాశం లేకుండా పోయింది. దీంతో కారులోని ఇద్దరూ ప్రాణాలు కోల్పోయినట్లు తెలుస్తోంది. అయితే కారులో ఇద్దరు సజీవదహనం కేసు అనూహ్య మలుపు తిరిగింది. తొలుత ఘన్‌పూర్ సర్వీసు రోడ్డులో వెళ్తున్న కారులో ప్రమాదవశాత్తు మంటలు చెలరేగడంతోనే ఇద్దరు మృతి చెందారని పోలీసులు భావించారు. కానీ, వీరిద్దరూ ప్రేమ జంట అని, ఆత్మహత్యకు పాల్పడినట్లు ప్రాథమిక దర్యాప్తులో తేలింది. సోమవారం సాయంత్రం జరిగిన ఈఘటనలో మృతులను శ్రీరామ్, లిఖితగా గుర్తించారు. కారులోపలే ఉండి పెట్రోల్ పోసుకొని నిప్పంటించుకున్నట్లు తెలుస్తోంది. ఇరుకుటుంబాల పెద్దలు పెళ్లికి అంగీకరించలేదనే ప్రేమజంట ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు చెబుతున్నారు. ఆత్మహత్య చేసుకునే ముందు వాళ్లు వారి తల్లిదండ్రులకు ఫోన్ చేసి చెప్పినట్లు సమాచారం. ఘటనాస్థలిలో 3 పేజీల లేఖను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. శ్రీరామ్ స్వస్థలం యాదాద్రి జిల్లా బీబీనగర్ మండలం జమ్ములపేట కాగా, యువతి మేడ్చల్ జిల్లాకి చెందినవారిగా గుర్తించినట్లు పోలీసులు తెలిపారు.

# తెలంగాణలో రేవంత్ రాజ్యాంగం

## లాయర్‌ను అడ్డుకోవడంపై కెటిఆర్ ఆగ్రహం



**హైదరాబాద్, జనవరి 6 :** ఏసీబీ ప్రధాన కార్యాలయం వద్ద తన న్యాయవాదిని పోలీసులు అడ్డుకోవడంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. చట్టాన్ని గౌరవించే సాధారణ పౌరుడి ఏసీబీ కార్యాలయానికి వచ్చా. కానీ రాజ్యాంగ బద్ధంగా తనకు దక్కిన హక్కులను కాలరాసేలా ఈ ప్రభుత్వం ప్రవర్తిస్తున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణలో భారత రాజ్యాంగం నడుస్తుందా లేదా రేవంత్ రాజ్యాంగం నడుస్తుందా అని ప్రశ్నించారు. ఫార్ములా-ఈ రేస్ వ్యవహారంలో ఏసీపీ విచారణకు కేటీఆర్ హాజరయ్యారు. అయితే లీగల్ టీమ్‌తో రావడంపై అభ్యంతరం వ్యక్తం చేసిన పోలీసులు కేటీఆర్‌ను రోడ్డుపైనే అడ్డుకున్నారు. సుమారు 45 నిమిషాలపాటు అక్కడే ఉంచారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. నా లాయర్‌ను నాతో రావద్దని చెబుతున్నారు. నా లాయర్‌ను వెంటపెట్టుకుని విచారణకు వచ్చే అధికారం ఉందని అనుకుంటున్నా. భారత రాజ్యాంగం నడుస్తుందని అనుకుంటున్నా. కానీ, తెలంగాణలో రేవంత్ రెడ్డి రాజ్యాంగమే నడుస్తుందని వాళ్లు అంటున్నారు. గతంలో తమ పార్టీ నాయకుడు పట్నం నరేందర్ రెడ్డిని విచారణ పేరుతో పిలిచి అసత్యాలతో కూడిన ఒక స్టేట్‌మెంట్‌ను మీడియాకి ఇచ్చారు. అదేవిధంగా ఇప్పుడు కూడా చేసే అవకాశం ఉంది. పోలీసులు నమ్మను. రాజమౌళి కంటే బాగా పోలీసులు స్క్రిప్టులు రాస్తున్నారు. హైకోర్టులో తీర్పు రిజర్వ్ చేశాక నన్ను విచారణకు పిలవాల్సిన అవసరం లేదు. అయినా ఇవాళ ఏసీబీ ఆఫీస్‌కు రమ్మన్నారు. నన్ను అడుగుతున్న సమాచారం మొత్తం ప్రభుత్వం వద్దే ఉంది. గతంలో ఒక మంత్రిగా ప్రభుత్వంలో నేను నిర్ణయం తీసుకున్నా. నావద్ద సమాచారం ఉందని అపోహ పడుతున్నారు. అపోహ పడుతున్న సమాచారం అంతా ప్రభుత్వం వద్దే ఉంది. నా వాదన ఇప్పటికే కోర్టులో చెప్పా. కోర్టు తీర్పు రిజర్వు చేసింది. హైకోర్టు, చట్టాలు, రాజ్యాంగంపై గౌరవంతో ఏసీబీ ఆఫీసుకు వచ్చానని అన్నారు. అయినా తన వెంట న్యాయవాదులు ఉంటే ఈ ప్రభుత్వానికి సమస్య ఏంటో చెప్పాలి. లేదా ఒక పౌరుడిగా తనకు న్యాయవాదుల సహకారం తీసుకునే హక్కు లేదనే విషయాన్ని రాతపూర్వకంగా రాసి ఇవ్వాలి. ప్రస్తుతం విచారణ పేరుతో నన్ను ఇక్కడికి పిలిచి? నా ఇంటి పైన దాడులు నిర్వహించేందుకు ప్రభుత్వం ప్రయత్నం చేస్తుంది. ఈ దాడుల్లో రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఏదైనా చట్ట వ్యతిరేకమైన వస్తువులను ఉంచే కుట్ర కూడా జరుగుతుంది. ఎన్ని దాడులు చేసినా, ఎన్ని అటెన్షన్ డైవర్షన్లు చేసినా ప్రభుత్వ వ్యతిరేక పోరాటం ఆపేది లేదు. రేవంత్ రెడ్డి నిన్న రాష్ట్ర రైతాంగానికి రైతు భరోసా కోత విధించి చేసిన ద్రోహం నుంచి ప్రజల దృష్టి మరలించేందుకే ఈ కుట్ర. ప్రజాక్షేత్రంలో రేవంత్‌ను వదిలే ప్రసక్తే లేదు. ఎన్ని రకాల అటెన్షన్ డైవర్షన్లు చేసిన కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలను అమలు చేసేదాకా వదిలిపెట్టేది లేదు. నాకు ఏసీబీ ఇచ్చిన నోటీసులకు రాతపూర్వకంగా సమాధానం ఇచ్చేందుకు వచ్చాను . అయితే కనీసం లోపలికి వెళ్లేందుకు కూడా పోలీసులు అడ్డుకుంటున్నారు. కాగా, లాయర్‌తో విచారణకు హాజరు కావడానికి పోలీసులు అనుమతించకపోవడంతో అక్కడి నుంచి కేటీఆర్ వెనుతిరిగారు. తన స్పందనను రోడ్డుపైనే ఏసీబీ అధికారులకు అందించారు.

# బీఆర్ఎస్ శకం ముగిసింది

## పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ జోస్యం



**ఆదిలాబాద్, జనవరి 6 :** తెలంగాణలో బీఆర్ఎస్ శకం ముగిసిందని.. వచ్చే ఎన్నికల నాటికి బీఆర్ఎస్ పార్టీనే ఉండదని పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్ జోస్యం చెప్పారు. ఆదిలాబాద్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ నేతలు పగటి కలలు కంటున్నారన్నారు. తండ్రీకొడుకులు తప్ప బీఆర్ఎస్‌లో ఎవ్వరూ ఉండరని పేర్కొన్నారు. దొరికిపోయిన దొంగ కేటీఆర్ అని.. ఆయన జైలుకు పోక తప్పదని చెప్పారు. బీఆర్ఎస్ పాలనలో దోపిడీకి అసలు అడ్డులేకుండా పోయిందని ఆరోపించారు. ప్రభుత్వ సొమ్ము తిన్న వారికి శిక్ష తప్పదన్నారు. ఫోన్ ట్యాపింగ్‌తో పెద్ద క్రైమ్ చేశారని.. కేసీఆర్ చేసిన విధ్వంసాన్ని పూడ్చేపనిలో ఉన్నట్లు చెప్పుకొచ్చారు. అధికారం కోల్పోయిన అక్కసుతో దారుణంగా మాట్లాడుతున్నారు. ఒక్క కుర్చీ కోసం ముగ్గురు కొట్లాడుతున్నారు. అధ్యక్ష పదవి కోసం ఆ ముగ్గురు పోటీ పడుతున్నారు. హరీశ్ రావు వేరే పార్టీ చూసుకోవాల్సిందే. ఈ-కారు రేస్‌లో కేటీఆర్ అడ్డంగా దొరికారు. పనికి రాని కేసు అంటూనే కేటీఆర్ ఎందుకు బయపడుతున్నారు. కాళేశ్వరం వృథా ప్రాజెక్టు. ప్రపంచంలోనే అత్యంత ప్రజా ధనం దుర్వినియోగం, దోపిడీ చేసిన కుటుంబం కేసీఆర్ కుటుంబం. వాళ్ల పాలనలో దోపిడీ లేని రంగం లేదు. ఫాంహౌస్‌కు పరిమితం అయినా కేసీఆర్‌కు ప్రతిపక్ష హోదా అవసరమా.. బీజేపీ మతం పేరిట ఓట్లు అడుగుతుంది. కులం, మతం పేరిట ఓట్లు అడగడం వల్ల రాబోయే తరాలు ఇబ్బంది పడతారు.' అని మహేశ్‌కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

# కేటీఆర్ ఇంట్లో ఏసీబీ సోదాలు

**హైదరాబాద్, జనవరి 6:** తెలంగాణలో రాజకీయాలు రోజురోజుకు ఆసక్తికరంగా మారుతున్నాయి. సంచలనంగా మారిన ఫార్ములా ఈ రేసు కేసులో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఏసీబీ, ఈడీ కేసులు, నోటీసులు, విచారణలు నడుస్తుండగా.. ఇప్పుడు సోదాలు కూడా మొదలు పెట్టారు. ఫార్ములా ఈ రేసు కేసులో భాగంగా.. సోమవారం గచ్చిబౌలిలోని కేటీఆర్ నివాసంలో ఏసీబీ అధికారులు సోదాలు చేపట్టారు. అయితే.. ఈ విషయాన్ని కేటీఆర్ ఉదయమే చెప్పటం గమనార్హం. ఫార్ములా ఈ రేసు కేసులో ఇప్పటికే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌ను ఏ1గా పేర్కొనగా.. ఏసీబీ, ఈడీ వరుసగా నోటీసులు జారీ చేసిన విషయం తెలిసిందే. కాగా.. సోమవారం ఏసీబీ విచారణకు హజరయ్యేందుకు వెళ్లిన కేటీఆర్.. తన లాయర్‌ను అనుమతించలేదన్న కారణంతో తిరిగి వచ్చేశారు. ఇదిలా ఉంటే.. ఈ కేసు దర్యాప్తులో భాగంగా.. కేటీఆర్ ఇంట్లో ఏసీబీ అధికారులు సోదాలకు ఉపక్రమించారు. గచ్చిబౌలిలోని ఓరియన్ విల్లాస్‌లో ఏసీబీ అధికారులు తనిఖీలు చేస్తున్నారు. ఈ ఏసీబీ సోదాలు ప్రస్తుతం రాష్ట్రమంతా చర్చనీయాంశంగా మారాయి. తర్వాత ఏం జరుగుతుందన్నది ఉత్కంఠగా మారింది. తన ఇంట్లో ఏసీబీ సోదాలు జరుగుతాయని సోమవారం ఉదయమే కేటీఆర్ మీడియాతో చెప్పటం గమనార్హం. ఆయన చెప్పినట్టుగానే ఏసీబీ అధికారులు సాయంత్రానికి ఆయన నివాసంలో సోదాలకు ఉపక్రమించటం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. సోమవారం ఉదయమే కేటీఆర్ ఏసీబీ విచారణకు హాజరయ్యారు. అయితే.. విచారణకు తనతో పాటు తన లాయర్‌ను అనుమతించకపోవటంతో.. తాను అధికారులకు చెప్పాలనుకున్నదాన్ని రాతపూర్వకంగా పోలీసులకు సమర్పించి.. కేటీఆర్ వెనుదిరిగారు. తిరిగి వెళ్తున్న సమయంలో.. మీడియాతో మాట్లాడిన కేటీఆర్.. తాను లేనప్పుడు తన ఇంట్లో ఏసీబీ సోదాలు చేయాలని చూస్తోందని.. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతో కావాలని ఏదైనా పెట్టి తన ఇంట్లో దొరికినట్లు చూపించాలని కుట్ర పన్నుతున్నారంటూ చెప్పుకొచ్చారు. కాగా.. ఆయన చెప్పినట్టుగానే సాయంత్రానికి ఏసీబీ అధికారులు సోదాలు మొదలుపెట్టారు. అయితే.. కేటీఆర్ ఇంట్లో ఏమైనా దొరుకుతాయా లేదా అన్నది వేచి చూడాల్సిందే. ఇదిలా ఉంటే.. ఈ కేసులో కేటీఆర్ హైకోర్టును ఆశ్రయించగా.. కాస్త ఊరట లభించిన విషయం తెలిసిందే. తీర్పు ఇచ్చే వరకు కేటీఆర్‌ను అరెస్టు చేయొద్దని కోర్టు ఆదేశించింది. అయితే.. క్వాష్ పిటిషన్‌పై కోర్టు తీర్పు రిజర్వ్ అయిందని అయినా ఏసీబీ కావాలని తనను విచారణకు పిలుస్తోందంటూ కేటీఆర్ మండిపడ్డారు. కాగా.. ఈరోజు విచారణ జరగకపోవటంతో.. కేటీఆర్‌కు ఏసీబీ మరోసారి నోటీసులిచ్చి విచారణకు పిలవనున్నట్లు తెలుస్తోంది.


# ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పెట్టుబడి సాయం

## వ్యవసాయ భూములకే సాయం.. మంచి నిర్ణయం

## మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కితాబు

**హైదరాబాద్,జనవరి 6 :** ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ పెట్టుబడి సహాయం పెంచడానికి ధైర్యం కావాలని మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి అన్నారు. వ్యవసాయ యోగ్యమైన భూములకే రైతు భరోసా ఇవ్వడం మంచి నిర్ణయమని అన్నారు. రేవంత్ ప్రభుత్వ పనితీరుపై మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. తనకు ఫార్ములా రేసుల గురించి ఎలా తెలుస్తుందన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాకనే రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అర్థమైందని తెలిపారు. ప్రభుత్వం ఆదాయం పెంచుకునే ప్రయత్నం చేయాలని అన్నారు. ఆర్థిక పరిస్థితి వల్ల చేయలేకపోతున్నామని ప్రజలకు వివరిస్తే అర్థం చేసుకుంటారని అన్నారు. బీఆర్ఎస్ హయాంలో కూడా ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చలేదని చెప్పారు. దళితులకు మూడు ఎకరాల భూమి విషయంలో బీఆర్ఎస్ చేతులు ఎత్తేసిందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో జైపాల్ రెడ్డి కీలక పాత్ర పోషించారని తెలిపారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టుకు జైపాల్ రెడ్డి పేరు పెట్టడం అభినందనీయమని అన్నారు. జైపాల్ రెడ్డి పేరు పెట్టడానికి కొందరు వ్యతిరేకించడం సరైంది కాదని చెప్పారు. నూటికి నూరు శాతం ఇచ్చిన హామీలు నెరవేర్చిన ప్రభుత్వాలు ఇప్పటిదాక లేవు అని తెలిపారు. సేద్యయోగ్యమైన భూములకే పెట్టుబడి సహాయం ఇవ్వాలని తాను కూడా సూచించానని అన్నారు. రియల్ ఎస్టేట్ వెంచర్లకు, గుట్టలకు, రోడ్లకు రైతుబంధు తొలగించాలని ప్రభుత్వానికి సూచించామని అన్నారు. అసెంబ్లీకి రావడం రాకపోవడం కేసీఆర్ ఇష్టమన్నారు. తమపై అక్రమ కేసులు పెడుతున్నారని అంటున్న వాళ్లే ప్రభుత్వానికి గ్రిప్ రాలేదు అంటున్నారని అన్నారు. ప్రభుత్వ పథకాలపై కమిషన్లు వేసి ఆరు నెలలే అయింది. అప్పుడే రిజల్ట్ ఎలా వస్తుందని అన్నారు. ఏపీ ప్రభుత్వంపై మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రశంసలు కురిపించారు. టీటీడీ దర్శనాలకు తెలంగాణ ప్రజాప్రతినిధుల లెటర్స్ అనుమతించినందుకు ఏపీ ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలిపారు. ఒక ప్రభుత్వం ఆపిన పక్రియను కొత్త ప్రభుత్వం అనుమతివ్వడం అభినందనీయమని గుత్తా సుఖేందర్ రెడ్డి తెలిపారు.






# హైడ్రా ప్రజావాణికి ఫిర్యాదులు వెల్లువ

## ఒక్కరోజే ఏకంగా 83 ఫిర్యాదులు రాక

**హైదరాబాద్, జనవరి 6 :** హైడ్రా ప్రజావాణి కార్యక్రమానికి ఫిర్యాదులు వెల్లువెత్తాయి. హైదరాబాద్ నగరంలో చెరువులు, పార్కులు ఆక్రమించి భవనాలు నిర్మించారంటూ ఎక్కువ శాతం ఫిర్యాదులు అందాయి. బుద్ధ భవన్ హైడ్రా కార్యాలయంలో సోమవారం ఉదయం 11 నుంచి సాయంత్రం 6 గంటల వరకూ అధికారులు ఫిర్యాదులు స్వీకరించారు. అక్రమ నిర్మాణాలు, ప్రభుత్వ స్థలాల ఆక్రమణలపై ఇవాళ ఒక్కరోజే ఏకంగా 83 ఫిర్యాదులు హైడ్రా కమిషనర్ రంగనాథ్ కు అందాయి. వివిధ జిల్లాల నుంచీ పెద్దఎత్తున ఫిర్యాదులు రావడంతో వాటిని స్వీకరించేందుకు అధికారులు నిరాకరించారు. తమ పరిధిలోకి ఆ ప్రాంతాలు రావంటూ వారిని పంపించేశారు. స్వీకరించిన 83 ఫిర్యాదులపై మూడు వారాల్లో చర్యలు తీసుకుంటామని కమిషనర్ రంగనాథ్ హామీ ఇచ్చారు. మరోవైపు సంక్రాంతి నుంచి హైదరాబాద్‌లో హైడ్రా పోలీస్ స్టేషన్లు ప్రారంభం కానున్నాయి. సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే హైడ్రా పోలీస్ స్టేషన్ల ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. సంక్రాంతికి పోలీస్ స్టేషన్లు ప్రారంభం అయితే ఇకపై అక్కడ్నుంచే కార్యకలాపాలు నిర్వహించనున్నారు. చెరువులు, పార్కులు, ప్రభుత్వ స్థలాలు వంటి ఆక్రమణలపై ఫిర్యాదు చేయాలని భావిస్తే నేరుగా హైడ్రా పోలీస్ స్టేషన్లలోనే చేయాల్సి ఉంటుంది. దీనికి సంబంధించి ఇప్పటికే పూర్తి ఏర్పాట్లు సిద్ధం అయినట్లు తెలుస్తోంది.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
7 జనవరి
2025






# హెచ్ఎంపీవీ గుబులు

## బెంగళూరులో ఇద్దరు చిన్నారులకు పాజిటివ్

**చైనా విజృంభణతో భారత్అప్రమత్తం**

**శ్వాసకోశ వ్యాధులలా ఉంటుందని వెల్లడి**

**ముందు జాగ్రత్తలు తీసుకోవాలన్న కేంద్రం**

**కోవిడ్ ప్రొటోకాల్ పాటించాలన్న రాష్ట్ర ఆరోగ్యశాఖ సూచన**

**న్యూఢిల్లీ/హైదరాబాద్, జనవరి 6 :** చైనాలో హ్యూమన్ మెటానిమోవైరస్ విజృంభిస్తోన్న వార్తలు వస్తోన్న నేపథ్యంలో.. భారత్‌లోనూ ఈ కేసులు వెలుగు చూడటం కలవరపాటుకు గురిచేస్తోంది. దీనిపై స్పష్టతనిచ్చిన కేంద్ర ఆరోగ్య శాఖ.. భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా హెచ్ఎంపీవీ ఇప్పటికే వ్యాప్తిలో ఉందని తెలిపింది. మిగతా శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగానే ఉంటుందని, ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంది. అయితే కోవిడ్ ప్రోటోకాల్‌ను పాటిస్తేమంచిదని సూచించింది. దేశంలో ఇన్‌ఫ్లుయెంజా మాదిరి వ్యాధులు లేదా తీవ్ర శ్వాసకోశ వ్యాధులు అసాధారణ రీతిలో ఏమీ లేవని కేంద్ర ఆరోగ్యశాఖ స్పష్టం చేసింది. 'ఇతర శ్వాసకోశ వైరస్‌ల మాదిరిగానే హెచ్ఎంపీవీ ఉంటుంది. సాధారణ జలుబు, ఫ్లూ మాదిరి లక్షణాలు కనిపిస్తాయి. చిన్నారుల్లో, వృద్ధుల్లో ఈ ఇన్‌ఫెక్షన్ ఎక్కువగా కనిపిస్తుంది' అని కేంద్ర ఆరోగ్యసేవల డైరెక్టర్ జనరల్ డాక్టర్ అతుల్ గోయల్ పేర్కొన్నారు. సీజనల్ శ్వాసకోశ సంబంధింత కేసులను ఎదుర్కొనేందుకు అవసరమైన వైద్య సామగ్రి, పడకలు, ఇతర వసతులతో భారత్ లోని ఆసుపత్రులు సంసిద్ధంగా ఉన్నాయన్నారు.



శీతాకాలంలో అవసరమైన జాగ్రత్తలు వహించడంతో పాటు వ్యక్తిగత పరిశుభ్రతను పాటించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. మరోవైపు జన్యు పరివర్తన జరిగిందని ప్రపంచ ఆరోగ్య సంస్థ పేర్కొనడం మినహాయించి హెచ్ఎంపీవీ వైరస్ గురించి పెద్దగా భయపడాల్సిన అవసరం లేదని ఐసీఎంఆర్ మాజీ శాస్త్రవేత్త డాక్టర్ రామన్ గంగాఖేడ్కర్ ఓ మీడియా సంస్థతో చెప్పారు. ప్రస్తుత రకం వైరస్‌తో ఎటువంటి ఆందోళన అవసరం లేదన్నారు. హ్యూమన్ మెటానిమోవైరస్ అనేది ఇదివరకే తెలిసిన వైరస్. ప్రపంచవ్యాప్తంగా పిల్లల్లో సంభవించే శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్లలో 12శాతం వరకు ఇదే కారణమవుతోందని అంచనా. రెస్పిరేటరీ సిన్సిటియల్ వైరస్ ని పోలి ఉండే ఈ వైరస్.. ఇతర శ్వాసకోశ ఇన్‌ఫెక్షన్ల మాదిరిగానే కనిపిస్తుంది. తక్కువ రోగనిరోధక శక్తి కలిగిన వాళ్లలోనే ఎక్కువ ప్రభావం చూపిస్తుంది. కొన్ని సందర్భాల్లో మాత్రమే ఆసుపత్రిలో చికిత్స అవసరం అవుతుంది. సాధారణంగా 11ఏళ్ల చిన్నారుల్లోనే ఎక్కువగా కనిపిస్తుంది. తొలిసారిగా దీనిని 2001లో నెదర్లాండ్స్‌లో 28 మంది చిన్నారుల్లో గుర్తించారు. ఈ క్రమంలో దేశంలో అత్యున్నత మెడికల్ బాడీ అయిన ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ బాంబు పేల్చింది. హ్యూమన్ మెటాప్‌న్యూమోవైరస్ ఇప్పటికే భారత్‌తో సహా ప్రపంచవ్యాప్తంగా 'సర్క్యులేషన్'లో ఉందని హెచ్చరించింది. అయితే శ్వాసకోశ వ్యాధుల పెరుగుదలను ఎదుర్కొనేందుకు భారత్ సన్నద్ధంగా ఉందని తెలిపింది. దేశంలో మూడు హెచ్ఎంపీవీ కేసులు నమోదయ్యాయి. ఈ నేపథ్యంలో ఐసీఎంఆర్ సోమవారం ఒక ప్రకటన విడుదల చేసింది. కాగా, భారత్‌తో సహా అనేక దేశాల్లో హెచ్ఎంపీవీతో సంబంధం ఉన్న శ్వాసకోశ వ్యాధుల కేసులు నమోదైనట్లు ఐసీఎంఆర్ తెలిపింది. ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ (ఐడీఎస్పీ) నెట్‌వర్క్, ఐసీఎంఆర్ డేటా ప్రకారం ఇన్‌ఫ్లుఎంజా లేదా తీవ్రమైన శ్వాసకోశ అనారోగ్యంలో అసాధారణ కేసుల పెరుగుదల పరిస్థితి దేశంలో లేదని పేర్కొంది. ఈ వైరస్ వ్యాప్తి పరిస్థితిని కేంద్ర ఆరోగ్య మంత్రిత్వ శాఖ పర్యవేక్షిస్తున్నట్లు వెల్లడించింది. అలాగే హెచ్ఎంపీవీ వ్యాప్తి ట్రెండ్‌ను ఈ ఏడాది అంతా ఐసీఎంఆర్ ట్రాక్ చేస్తుందని వివరించింది. హెచ్ఎంపీవీ వైరస్ కలకలం సృష్టిస్తున్న నేపథ్యంలో హైదరాబాద్ పరిధిలోని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రజలకు కీలక విజ్ఞప్తి చేసింది. 'నమస్కారం ముద్దు, హ్యాండ్‌షేక్ వద్దు' అనే నినాదాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని నిర్ణయించింది. షేక్ హ్యాండ్స్ కారణంగా వైరస్ ఒకరి నుంచి మరొకరికి వ్యాప్తి చెందే అవకాశం ఉందని తెలిపింది. సీజనల్ వ్యాధులు తరుచుగా పిల్లలు, వృద్ధుల్లో అధికంగా వచ్చే అవకాశం ఉందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రభు కుమార్ తెలిపారు. హెచ్ఎంపీవీ వైరస్ వ్యాప్తి చెందితే శ్వాస సంబంధిత సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. కాబట్టి వీలైనంత వరకు ఈ వైరస్ నివారణకు తగు చ ర్యలు తీసుకోవాలన్నారు. వైరస్ సోకిన వారికి షేక్‌హ్యాండ్ ఇచ్చినా, తాకినా వైరస్ సోకవచ్చు. దగ్గు, తుమ్ముల నుంచి వచ్చే తుప్పిర్లు ద్వారా కూడా వైరస్ వ్యాపిస్తుందని తెలిపారు. ఈ వైరస్ వ్యాప్తి నేపథ్యంలో చల్లని గాలులకు దూరంగా ఉండడంతో పాటు దూర ప్రయాణాలను వాయిదా వేసుకుంటే మంచిదని చెప్పారు. ప్రతి ఒక్కరూ విధిగా మాస్కు ధరించాలి. తరుచుగా సబ్బు లేదా శాని టైజర్‌తో చేతులు శుభ్రంగా కడుక్కోవాలి. జన సమూ హాలకు దూరంగా ఉండాలి.. భౌతిక దూరం తప్పనిసరిగా పాటించాలి. రోగ నిరోధక శక్తిని పెంపొందించే ఆహారం తీసుకోవాలి. వీలైనంత వరకు ఇంట్లో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలి. జలువు, దగ్గు విపరీతంగా ఉంటే.. తప్పనిసరిగా డాక్టర్‌ను సంప్రదించాలని సూచించారు.

## బెంగళూరులో హెచ్ఎంపీవీ వైరస్

**ప్రత్యేక సమావేశమైన కర్ణాటక ప్రభుత్వం**

**బెంగళూరు, జనవరి 6:** కరోనా వైరస్‌కు పుట్టినిల్లు అయిన చైనాలో పుట్టిన మరో వైరస్ హ్యూమన్ మెటాన్యూమోవైరస్ భారత్‌లో ప్రవేశించిన సంగతి తెలిసిందే. కర్ణాటక రాజధాని బెంగళూరులోని బాప్టిస్ట్ ఆసుపత్రిలో 3, 8 నెలల చిన్నారులకు ఈ వైరస్ పాజిటివ్‌గా తేలింది. ఈ విషయాన్ని భారత వైద్య పరిశోధన మండలి సోమవారం ఉదయం వెల్లడించింది. ఈ నేపథ్యంలో కర్ణాటక ప్రభుత్వం అప్రమత్తమైంది. కర్ణాటక వైద్యారోగ్య శాఖ మంత్రి దినేష్ గుండూరావు ఆరోగ్యశాఖకు చెందిన ఉన్నతాధికారులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. వైరస్ మరింత వ్యాప్తి చెందకుండా తీసుకోవాల్సిన చర్యలపై ఈ సమావేశంలో చర్చించారు. కాగా, హ్యూమన్ మెటా న్యూమోవైరస్‌ను మొదట 2001లో గుర్తించారు. 2011-12లో అమెరికా, కెనడా, ఐరోపా దేశాల్లో ఈ కేసులు నమోదయ్యాయి. హెచ్ఎంపీవీ వైరస్ సోకితే దగ్గు, జ్వరం, ముక్కు దిబ్బడ, శ్వాస తీసుకోవడంలో ఇబ్బంది వంటి లక్షణాలు కనిపిస్తాయి. వైరస్ తీవ్రత ఎక్కువగా ఉన్నవారిలో బ్రాంకైటిస్, నిమోనియా వంటి సమస్యలకు సైతం దారి తీయొచ్చు. సాధారణంగా వైరస్ సోకిన మూడు నుంచి ఆరు రోజుల్లో వ్యాధి లక్షణాలు కనిపిస్తాయి. దగ్గు, తుమ్ముల నుంచి వచ్చే తుంపరల ద్వారా వైరస్ వ్యాపిస్తుంది. వైరస్ సోకిన వారినిగానీ, వైరస్‌తో కలుషితమైన వస్తువులనుగానీ తాకి.. ఆ చేతులతో ముక్కు, మూతి, కళ్లను తాకితే వైరస్ సోకుతుంది. పిల్లలు, వృద్ధులు, రోగ నిరోధక వ్యవస్థ బలహీనంగా ఉన్న వారికి హెచ్ఎంపీవీ ముప్పు అధికంగా ఉంటుంది. తరచూ సబ్బుతో కనీసం 20 సెకన్‌లపాటు చేతులను శుభ్రం చేసుకోవాలి. దగ్గేటప్పుడు, తుమ్మేటప్పుడు ముక్కు, నోరుకు టిష్యూ లేదా కర్చీఫ్‌ను అడ్డుపెట్టుకోవాలి. అనారోగ్యంగా ఉంటే ఇంటికే పరిమితం కావడం మంచిది.



## పెరుగుతున్న హెచ్ఎంపీవీ కేసులు

**న్యూఢిల్లీ, జనవరి 6:** భారత్‌లో హ్యూమన్ మెటాప్న్యూమోవైరస్ కేసులు క్రమంగా పెరుగుతున్నాయి. ఇప్పటికే కర్ణాటక రాజధాని బెంగళూరులో ఇద్దరు చిన్నారులకు వైరస్ పాజిటివ్‌గా తేలిన విషయం తెలిసిందే. తాజాగా గుజరాత్ రాష్ట్రంలో మరో కేసు బయటపడింది. రెండు నెలల చిన్నారికి వైరస్ పాజిటివ్‌గా తేలింది. ప్రస్తుతం ఆ శిశువు అహ్మదాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. శిశువు ఆరోగ్య పరిస్థితి ప్రస్తుతం స్థిరంగా ఉన్నట్లు అధికారులు తెలిపారు. బాధిత కుటుంబానికి రాజస్థాన్‌లోని దుంగార్‌పూర్‌గా తెలిసింది. తాజా కేసుతో భారత్‌లో మొత్తం హెచ్ఎమ్‌పీవీ కేసుల సంఖ్య మూడుకు చేరింది. అంతకుముందు బెంగళూరులోని బాప్టిస్ట్ ఆసుపత్రిలో 3, 8 నెలల చిన్నారులకు వైరస్ సోకినట్లు తేలిన విషయం తెలిసిందే. మూడు కేసుల్లో వైరస్ సోకిన పిల్లల కుటుంబ సభ్యులకు అంతర్జాతీయ ప్రయాణాలు చేసిన హిస్టరీ లేదు. అయినప్పటికీ వైరస్ బారినపడటం ఆందోళన కలిగిస్తోంది.



## మెటాన్యూమోవైరస్‌పై కేంద్రం కీలక ప్రకటన

**దీంతో భయపడాల్సిన పనిలేదన్న మంత్రి నడ్డా**



**న్యూఢిల్లీ,జనవరి 6 :** మెటాన్యూమోవైరస్ పై కేంద్రం కీలక ప్రకటన చేసింది. ఈ వైరస్ గురించి ఎవరూ ఆందోళనపడొద్దని, ఇది కొత్త వైరస్ కాదని, దేశ ప్రజలు ప్రశాంతంగా ఉండాలని కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా అన్నారు. 2001లో తొలిసారి గుర్తించిన ఈ వైరస్ ప్రపంచ వ్యాప్తంగా చాలా ఏళ్లుగా ఉన్నట్లు తెలిపారు. ప్రభుత్వం పరిస్థితిని చురుగ్గా పర్యవేక్షిస్తోందని, ప్రజారోగ్యాన్ని కాపాడటానికి అవసరమైన చర్యలను అమలు చేస్తుందని ప్రజలకు హామీ ఇస్తూ నడ్డా ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. ఇది కొత్త వైరస్ కాదని ఆరోగ్య నిపుణులు స్పష్టం చేశారు. ఇది 2001లో మొదటిసారిగా గుర్తించబడింది, ఇది చాలా సంవత్సరాల నుండి ప్రపంచం మొత్తం వ్యాపిస్తోంది. గాలి ద్వారా, శ్వాస ద్వారా వ్యాపిస్తుంది. ఇది అన్ని వయసుల వ్యక్తులను ప్రభావితం చేస్తుంది. శీతాకాలం, వసంత ఋతువులో ఈ వైరస్ ఎక్కువగా వ్యాపిస్తుంది' అని జేపీ నడ్డా చెప్పారు. కర్ణాటక, గుజరాత్‌లకు చెందిన ముగ్గురు పిల్లలకు ఊఓఖ పాజిటివ్ అని తేలిన తర్వాత జేపీ నడ్డా నుంచి ఈ ప్రకటన వచ్చింది. భారత ఆరోగ్య సంస్థలు పరిస్థితిని చురుకుగా పర్యవేక్షిస్తున్నాయని నడ్డా చెప్పారు. ఆరోగ్య మంత్రిత్వ శాఖ, ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ , నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ చైనా ఇతర దేశాల పరిణామాలను నిశితంగా గమనిస్తున్నట్లు తెలిపారు. దేశంలో శ్వాసకోశ వైరల్ ఇన్ఫెక్షన్ల గణనీయమైన పెరుగుదల లేని కేంద్రమంత్రి చెప్పారు.

## మార్కెట్లపై వైరస్ ప్రభావం

**భారీగా నష్టపోయిన షేర్ మార్కెట్**

**ముంబై,జనవరి6 :** కొత్త వైరస్ ప్రకంపనలతో షేర్ మార్కెట్ కుదేలయ్యింది. మరోసారి వైరస్ గుబులు మొదలైంది. దేశంలో హెచ్ఎంపీవీ కేసులు వెలుగు చూసిన వేళ సూచీలు అమ్మకాల ఒత్తిడి ఎదుర్కొన్నాయి. ఆసియా మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు, విదేశీ మదుపర్ల అమ్మకాలు సూచీలను పడేశాయి. ఇంట్రాడేలో సెన్సెక్స్ 1400 పాయింట్ల మేర పతనం అవ్వగా.. నిఫ్టీ 23,550 స్థాయికి చేరింది. ఆసియా మార్కెట్ల నుంచి బలహీన సంకేతాలు కూడా మన మార్కెట్లపై ప్రభావం చూపాయి. మరికొన్ని రోజుల్లో అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ బాధ్యతలు స్వీకరించనున్న నేపథ్యంలో చైనా సహా మరికొన్ని దేశాలపై టారిఫ్‌ల భయం వెంటాడుతోంది. దీంతో జపాన్ నిక్కీ, హాంకాంగ్, షాంఘై మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి. హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, రిలయన్స్, ఐటీసీ, టాటా స్టీల్ వంటి అధిక వెయిటేజీ ఉన్న స్టాక్స్‌లో అమ్మకాల ఒత్తిడి సూచీల పతనానికి కారణమయ్యాయి. దేశీయ ఈక్విటీ మార్కెట్లలో ఎఫ్ఐఐల అమ్మకాలు కొనసాగుతుండడం మన మార్కెట్లలో అమ్మకాల ఒత్తిడికి కారణమని అనలిస్టులు విశ్లేషిస్తున్నారు. మదుపర్ల సంపదగా భావించే బీఎస్ఈలో నమోదిత కంపెనీల మొత్తం మార్కెట్ విలువ దాదాపు రూ.12 లక్షల కోట్ల మేర క్షీణించి రూ.439 లక్షల కోట్లకు చేరింది. ఉదయం సెన్సెక్స్ 79,281.65 (క్రితం ముగింపు 79,223.11) పాయింట్ల వద్ద ఎ÷-లాట్‌గా ప్రారంభమైంది. ఉదయం కాసేపు లాభనష్టాల మధ్య చలించింది. బెంగళూరులో ఇద్దరు చిన్నారుల్లో హెచ్ఎంపీవీని గుర్తించినట్లు వార్తలు రావడంతో సూచీల పతనం ప్రారంభమైంది.అనంతరం భారీ నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 77,781.62 పాయింట్ల కనిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 1258.12 పాయింట్ల నష్టంతో 77,964.99 వద్ద ముగిసింది. నిఫ్టీ సైతం 388.70 పాయింట్లు నష్టపోయి 23,616.05 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ మరో 3 పైసలు క్షీణించి 85.82గా ఉంది. సెన్సెక్స్ 30 సూచీలో టైటాన్, సన్‌ఫార్మా షేర్లు మినహా మిగిలిన అన్ని కంపెనీల షేర్లూ నష్టాల్లో ముగిశాయి. టాటా స్టీల్, ఎన్టీపీసీ, కోటక్ మహీంద్రా బ్యాంక్, ఇండస్ ఇండ్ బ్యాంక్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు ప్రధానంగా నష్టపోయాయి. అంతర్జాతీయ విపణిలో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ 76.30 డాలర్ల వద్ద ట్రేడవుతుండగా.. బంగారం ఔన్సు 2645 డాలర్ల వద్ద కొనసాగుతోంది. చైనాలో వెలుగుచూసిన హ్యూమన్ మెటానిమో వైరస్ కేసులు భారత్‌లోనూ నమోదుకావడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఉదయం ఎ÷-లాట్‌గా సూచీలు ప్రారంభం కాగా.. బెంగళూరులో 2, గుజరాత్‌లో ఒక కేసు నమోదైనట్లు వార్తలు రావడం కలకలం రేపింది. ఈ వార్తలు ప్రధానంగా సూచీలను పడేశాయి.



## లౌకికరాజ్యంలో పండుగలు ఎంతో ముఖ్యం!

లౌకికరాజ్యంలో పండుగలు ఎంతో కీలకంగా మారాయి. సుమారు 141 కోట్ల జనాభా గల భారతదేశం వంటి అతిపెద్ద దేశంలో లౌకికరాజ్యం సక్రమంగా నిలపడాలంటే పండుగలకు అధిక ప్రాధాన్యం ఇవ్వటం తప్పదు. స్వాతంత్ర్యం రాకమునపు కూడా భారతదేశాన్ని పాలించిన అనేక రాజులు, ఏకచక్రాధిపతులు కూడా పండుగలకు కొన్ని ఆంక్షలతో కూడిన అనుమతులు ఇచ్చేవారు. అప్పుడు లౌకికరాజ్యం లేదుకనుక నడిపోయింది. కానీ నేటి స్వాతంత్ర్య అనంతరం భారత్ అతిపెద్ద లౌకికరాజ్యంగా అవతరించింది. ఇందులో అనేక మతాలు, అనేక సంస్కృతులు మిళితమై ఉన్నాయి. అందుకనే ఏ పార్టీ పాలనలో ఉన్నా వారివారి మతాలకు సంబంధించిన పండగులకు ప్రాధాన్యం ఇస్తూ వస్తున్నారు. ఎందుకంటే ఎక్కడైనా వారివారి మతాలకు సంబంధించిన పండుగలకు వారు స్వేచ్ఛగా నిర్వహించుకోలేరో అక్కడ లౌకిక రాజ్యం నిలపటానికే ఆస్కారమే లేదు. దీనిని గుర్తెరిన పాలకులు స్వాతంత్ర్యం అనంతరం ఎంతో జాగ్రత్తగా పండుగలకు ప్రాధాన్యం ఇస్తూ వస్తున్నారు. ముఖ్యంగా భారత్ వంటి అతిపెద్ద దేశంంలో ప్రజలు కూడా కలిసిమెలిసి ఉంటున్నారంటే దానికి కూడా పండుగలే మరోకారణంగా చెప్పవచ్చు. హిందువులు, ముస్లిం, క్రైస్తవులు, బౌద్ధులు నిర్వహించుకునే వారివారి పండుగలే ఇతర మతస్తులు శుభాకాంక్షలు తెలపడటం, కలిసిమెలసి జరుపుకోవటం వల్ల ఇంత కాలంగా లౌకికరాజ్యంగా భారత్ నిలబడుతూ వస్తుంది. ఇందులో ఒక్క మతానికి సంబంధించిన పండుగలకు ప్రాధాన్యం ఇవ్వకున్నా, నిర్లక్ష్యం చేసినా అది లౌకికరాజ్యానికి బీటలు వారే పరిస్థితులు తీసుకొస్తుంది. ప్రపంచంలోని కొన్ని కొన్ని మతాలకు సంబంధించిన పండుగలకు కొన్ని ఆంక్షలు విధించారు. అప్పుడు ఆ దేశంలో ప్రజాస్వామ్యం నడుస్తున్నందన భావన మెల్లిగా సన్నగిల్లుతుంది. లౌకికరాజ్యంగా చెప్పబడదు. ముఖ్యంగా ముస్లిం పాలిత దేశాల్లో ఈవిధమైన ఆంక్షలు విధించడం వల్ల అక్కడ ప్రజాస్వామ్యానికి తీవ్ర భంగం వాటిల్లుతోంది. ఇక యూరపం లాంటి దేశంలోనూ అన్ని మతాలకు సంబంధించిన పండుగలకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజాస్వామ్యాన్ని పరిరక్షిస్తూ వస్తున్నారు. అందుకనే రాజకీయ పార్టీలు కూడా ఇంతటి ప్రాధాన్యతమున్న పండగలను అవకాశంగా చేసుకొని వారి ఓట్లు రాబట్టేందుకు ప్రయత్నిస్తుంటారు. ముఖ్యంగా మనదేశంలో కొన్ని పండుగలకు విగ్రహాలు కొనుగోలు చేసి ఇవ్వటం, ఇతర మతస్తులు నిర్వహించే పండుగలు దుస్తులు, ఇతర నిత్యావసర వస్తువులు పంపిణీ చేయడం వంటివి కూడా చేస్తూ వస్తున్నారు. అయితే వారి ఉద్దేశం ఏదైనా పండుగలకు ప్రాధాన్యత ఇవ్వటం వల్ల ఇంత పెద్ద భారతదేశంలో ఐక్యతకు దారితీస్తుందనేది ఘంటాపథం చెప్పవచ్చు. పండుగలు మన పూర్వీకుల నుంచి ఆనవాయితీ వస్తున్నాయి, మన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తున్నాయని చెబుతున్నామనే తప్ప మన లాంటి అతి పెద్ద దేశంలో లౌకికరాజ్యం నిలపడటానికి అనేక కీలకం. అందుకే ఇంత పెద్దదేశంలో అన్ని మతాలవారు స్వేచ్ఛగా, హాయిగా జీవించగలుగుతున్నారు. ఎప్పుడైతే వారి స్వేచ్ఛకు భంగం కలుగుతుందని అక్కడ పాలకులపై వ్యతిరేకత ఏర్పడి అవాంఛనీయ సంఘటనలు, ఘర్షణలతో అట్టుడికి ప్రజాస్వామ్యానికి పెద్ద ఆటంకంగా మారుతుంది. ఇది పాలకులు గుర్తుపెట్టుకున్నంత వరకు లౌకికరాజ్యం సాఫీగా సాగుతుంది. ఇకవేళ ఎక్కడైనా ఆంక్షలు వంటివి విధించడం, ఏ ఇతర పండగలకు ప్రాధాన్యత ఇవ్వకపోవడం వంటికి జరిగితే మాత్రం మెల్లిమెల్లిగా లౌకికరాజ్యానికి బీటలు పడి దారి కూలిపోయేంత వరకు దారితీస్తుంది.



ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
7 జనవరి
2025





# ఈపీఎఫ్ఓ పెన్షన్‌ను కనీసం రూ.5 వేలు చేయాలి

**ఆదాయ పరిమితిని రూ.10 లక్షలు పెంచాలి**

**నిర్మలా సీతారమన్‌కు ట్రేడ్ యూనియన్ల వినతి**

న్యూఢిల్లీ,జనవరి 6 : ఈపీఎఫ్ఓ పెన్షన్‌ను కనీసం రూ.5 వేలు చేయాలని ట్రేడ్ యూనియన్లు డిమాండ్ చేశాయి. సత్వరమే 8వ పే కమిషన్‌ను ఏర్పాటు చేయాలని కేంద్రాన్ని కోరాయి. ఆదాయపు పన్ను మినహాయింపు పరిమితిని రూ.10 లక్షలు చేయాలని కేంద్రాన్ని ట్రేడ్ యూనియన్లు కోరాయి. 2025-26 బడ్జెట్‌లో సూపర్ రిచ్‌పై ట్యాక్సులు వేయాలన్నాయి. ఈ మేరకు సోమవారం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌తో జరిగిన బడ్జెట్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న ట్రేడ్ యూనియన్ ప్రతినిధులు.. పలు డిమాండ్లను కేంద్రం ముందుంచారు. గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత కల్పించాలని విజ్ఞప్తి చేశాయి. ప్రభుత్వ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని కోరాయి. సమావేశం అనంతరం యూనియన్ ప్రతినిధులు ఇదే విషయమై మీడియాతో మాట్లాడారు. ప్రైవేటీకరణ, కార్పొరేటీకరణ ఆపాలని కేంద్రాన్ని కోరినట్లు టీయూసీసీ జాతీయ కార్యదర్శి ఎస్‌పీ తివారీ అన్నారు. ఈసారి బ్జడెట్‌లో సూపర్ రిచ్‌పై 2 శాతం అదనంగా ట్యాక్స్ వేసి.. అసంఘటిత రంగ కార్మికుల సంక్షేమానికి ఆ మొత్తాన్ని వినియోగించాలని కోరారు. వ్యవసాయ కార్మికులకు సైతం సామాజిక భద్రత కల్పించాలని, వారికీ కనీస వేతనాలు కల్పించాలన్నారు. ఈపీఎస్ - 95 పెన్షన్ కింద ప్రస్తుతం చెల్లిస్తున్న కనీస పెన్షన్ రూ.1000 నుంచి రూ.5 వేలకు పెంచాలని భారతీయ మజ్దూర్ సంఘ్ ఆర్గనైజింగ్ సెక్రటరీ (నార్త్ జోన్) పవన్ కుమార్ కోరారు. దాన్ని వీడిఏకు అనుసంధానం చేయాలని కోరారు. రూ.10 లక్షలకు వరకు ఆదాయపు పన్నును మినహాయించడంతో పాటు పెన్షన్ మొత్తంపై పూర్తిగా ఆదాయపు పన్ను తొలగించాలని కోరారు. ఏడో వేతన కమిషన్ ఏర్పాటు చేసి పదేళ్లు (2014లో) దాటిపోయిందని, 8వ వేతన కమిషన్‌ను సత్వరమే ఏర్పాటు చేయాలని సీఐటీయూ జాతీయ కార్యదర్శి స్వదేశ్ దేవ్ రాయ్ పేర్కొన్నారు. 1980ల్లో కేంద్ర ప్రభుత్వ రంగ ఉద్యోగుల సంఖ్య 21 లక్షలుగా ఉండగా.. 2023-24 నాటికి అది 8 లక్షలకు చేరడంపై ఆందోళన వ్యక్తంచేశారు.

# రెరా వ్యవహారాలన్నీ ఇక ఆన్‌లైన్‌లోనే

**రెరా పెండింగ్ దరఖాస్తులపై స్పెషల్ డ్రైవ్**

**అధికారుల తీరుపై మంత్రి నారాయణ ఆగ్రహం**




విజయవాడ, జనవరి 6 : ఆఫ్‌లైన్ కాకుండా ఇక ఆన్‌లైన్‌లోనే రెరా కార్యకలాపాలు వచ్చే నెల నుంచి అమలు చేసేలా చూస్తామని పురపాలకశాఖ మంత్రి నారాయణ ప్రకటించారు. రెరాలో ఆలస్యాలపై వచ్చిన ఫిర్యాదులపై స్పందిస్తూ..రెరా అధికారుల తీరుపై మంత్రి నారాయణ ఆగ్రహం వ్యక్తం చేశారు. దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టడంపై మంత్రి ఫైర్ అయ్యారు. ఏపీ రెరాలో పెండింగ్ దరఖాస్తులపై మంత్రి ఈరోజు స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. రేరా అధికారులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రెరాలో అనుమతుల కోసం నెలల తరబడి దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయి. ఈ విషయాన్ని మంత్రి దృష్టికి పలువురు బిల్డర్లు, డెవలపర్లు తీసుకొచ్చారు. ఎనిమిది నెలలుగా ఎందుకు దరఖాస్తులు పెండింగ్‌లో పెట్టారని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు. కావాలనే దరఖాస్తురాదులను వేధింపులకు గురి చేస్తునట్లు మంత్రికి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వానికి చెడ్డ పేరు తెచ్చేలా వ్యవహరిస్తున్నారని కొంతమంది అధికారుల తీరుపై మండిపడ్డారు. అంశాల వారీగా పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులపై మంత్రి నారాయణ ఆరా తీశారు. రెరా అధికారులతో నారాయణ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మంత్రి ఏపీ రెరాకు సంబంధించి అనేక వినతులు వచ్చాయని.. 167 దరఖాస్తులు షార్ట్ ఫాల్స్ పంపారని తెలిపారు. పరిష్కారం కావడంలేదని కొన్ని ఫిర్యాదులు వచ్చాయన్నారు. మా సమాచారం అందుకుని 30 మంది క్లయింట్లు, ప్రతినిధులు వచ్చారు. అనేక అంశాల పై ఈరోజు వారితో చర్చించాం. ఇబ్బందులు పరిష్కారం కోసం కొన్ని సూచనలు చేశాం. ఇతర రాష్టాల్లో్ర అమలు చేసిన విధానాలను కూడా కొన్ని పరిశీలించాం. కమిటీ వేసి మరింత సరళతరంగా ఉండేలా చూస్తాం. అపార్ట్‌మెంట్, విల్లాలుకొనే వారు నష్టపోకుండా చూస్తాం. ప్రకటనలు చూసి కొనేవారు మోసపోకూడదనే రెరా తీసుకు వచ్చాం. అక్కడ ఉన్న సదుపాయాలు అగ్రిమెంట్ ప్రకారం ఉన్నాయా లేదా అనేది రెరా అథారిటీ పరిశీలిస్తుంది. నాలుగైదు అంశాలు మినహా అన్ని సమస్యలు పరిష్కరించాం' అని మంత్రి వెల్లడించారు. 2016 లో రెరా చట్టం అమల్లోకి వస్తే 2017 నుంచి నిబంధనలు అమలు చేస్తున్నామన్నారు. 167 దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా ఈనెలాఖరుకు పరిష్కరించాలని ఆదేశించామన్నారు. గత ప్రభుత్వంలో ఎన్నో ఇబ్బందులు పడ్డారని.. ఇప్పుడు వీటిని సాధ్యమైనంత త్వరగా పరిష్కరిస్తామని తెలిపారు. ఆఫ్ లైన్‌లో జరిగే విధానాన్ని ఆన్ లైన్‌లోకి తెస్తామన్నారు. టీడీఆర్ బాండ్‌లను తాత్కాలికంగా అన్ని చోట్లా ఆపామన్నారు. తణుకు అంశంపై విచారణ పూర్తి అయ్యాక సీఎం చంద్రబాబుతో చర్చిస్తామని తెలిపారు. శుక్రవారం , శనివారం మధ్యాహ్నం మున్సిపల్ కమిషనర్లతో మాట్లాడానని.. ఈరోజు సాయంత్రం కూడా కాన్ఫరెన్స్ పెట్టినట్లు చెప్పారు. 822 టీడీఆర్‌లు రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఈనెలాఖరులోపు వీటిని కూడా పూర్తి చేస్తామని స్పష్టం చేశఆరు. విశాఖలో అత్యధికంగా 184 టీడీఆర్‌లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. రాష్ట్రంలో రియల్ ఎస్టేట్ బాగా అభివృద్ధి చెందాలని.. అనుమతుల విషయంలో ఎక్కడా ఇబ్బందులు లేకుండా చూస్తున్నామని చెప్పారు. అన్ని రకాల నిబంధనలు పరిశీలించి సరళ తరం చేస్తామన్నారు. సెంట్రల్ యాక్ట్ ప్రకారం లిబరైజ్ చేస్తున్నామని వెల్లడించారు. బిల్డర్లు కూడా నిబంధనలు పాటించి నిర్మాణాలు చేయాలని కోరుతున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సహకారం అందిస్తుందని.. సద్వినియోగం చేసుకోవాలన్నారు. చాలా మంది బిల్డింగ్‌లు నిర్మించారని.. సెంట్రల్ యాక్ట్ ప్రకారం మార్పులను రెరా సూచనలు చేస్తుందన్నారు. బిల్డర్లకు పూర్తిగా చెల్లిస్తే రిజిస్ట్రేషన్ చేయాల్సిందే అని స్పష్టం చేశారు. డబ్బు పెండింగ్‌లో ఉన్నప్పటికీ కొంతమంది ఫిర్యాదు చేస్తున్నారన్నారు. కోర్టులో ఉన్న అంశాలు అక్కడ పరిష్కారం అయ్యాకే అనుమతి ఇస్తామని తెలిపారు. నూతననంగా విధి విధానాలను త్వరలోనే ప్రకటిస్తామన్నారు. ' రెరాపై ఫిర్యాదులు వచ్చాయనే నేను ఈరోజు పరిశీలించా. యాక్ట్‌లో లేని అంశాలు కొన్ని పెట్టినందున కొన్ని ఇబ్బందులు వచ్చాయి.

# కుప్పంలో 'సూర్య ఘర్' సోలార్ పైలట్ ప్రాజెక్టు

**ప్రతి ఇంటిలో నెలకు 200 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి**

**ఏడాదికి రూ.4వేల విలువైన కరెంట్ ఉచితంగా వినియోగం**

**'స్వర్ణ కుప్పం విజన్-2029' డాక్యుమెంటరీని ఆవిష్కరించిన సిఎం చంద్రబాబు**




చిత్తూరు,జనవరి 6 : మన ఇళ్లపై మనమే కరెంట్ ఉత్పత్తి చేసుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. సౌర, పవన విద్యుత్‌కు ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చామని.. వీటి కారణంగా ప్రజలపై బిల్లుల భారం తగ్గుతుందన్నారు. కుప్పం నియోజకవర్గంలోని నడిమూరు గ్రామంలో 'సూర్య ఘర్' సోలార్ పైలట్ ప్రాజెక్టును చంద్రబాబు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రతి ఇంటిలో నెలకు 200 యూనిట్లు విద్యుత్ ఉత్పత్తి చేసుకొనేందుకు అవకాశం ఉందన్నారు. 60 యూనిట్లు వాడుకోవచ్చు.. మిగతా 120 యూనిట్లను గ్రిడ్‌కు అనుసంధానం చేయొచ్చన్నారు. ఏడాదికి రూ.4వేల విలువైన కరెంట్ ఉచితంగా వినియోగించుకోవచ్చని, అదనంగా మరో రూ.5వేలు వరకు ఆదాయం వస్తుందని సీఎం వెల్లడించారు. ప్రజలు భవిష్యత్తులో కరెంట్ బిల్లు కట్టే భారం ఉండదన్నారు. ఈ సందర్భంగా 'స్వర్ణ కుప్పం విజన్-2029' డాక్యుమెంటరీని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఘనంగా ఆవిష్కరించారు. కుప్పంలోని ద్రవిడ యూనివర్సిటీ ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో డాక్యుమెంటరీని సీఎం చంద్రబాబు విడుదల చేశారు. అంతకుముందు నడిమూరు గ్రామంలో సోలా సోలరైజేషన్ పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో టీడీపీ కార్యకర్తలు, నాయకులు, మంత్రులు పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. 'అసాధ్యం అన్న వాటిని సుసాధ్యం చేసి నిరూపించిన పార్టీ తెలుగుదేశం. విజన్-2020 తయారు చేసినప్పుడు చాలా మంది విమర్శించారు. ఒక డైరెక్షన్ లేకుండా జీవితాల్లో ఎవ్వరూ పైకి రాలేరు. ఏ వ్యక్తి అయినా సరే పద్ధతి ప్రకారం పని చేయగలిగితే జీవితంలో ఏదైనా సాధించే స్థితికి చేరుతారు. తప్పుడు నిర్ణయాలు తీసుకుంటే ప్రజలకు శాపాలుగా మారుతాయి. సరైన నిర్ణయాలు తీసుకుంటే చరిత్ర మారిపోయే పరిస్థితి ఉంటుంది. మన తెలుగు బిడ్డ పీవీ నరసింహారావు దేశ ప్రధాని అయిన తర్వాత అనేక ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టారు. ఈ సంస్కరణల వల్ల ఆయన దేశం దశదిశ మార్చారన్న విషయం మనందరం గుర్తు పెట్టుకోవాల్సిన అవసరం ఉంది. మన్మోహన్ సింగ్ కూడా మంచి ఆర్థిక సంస్కరణలు ప్రవేశపెట్టి మరవలేని వ్యక్తిగా నిలిచారు. ద్రవిడ యూనివర్సిటీ రావడానికి కారణం నందమూరి తారక రామారావు. బాగా కష్టపడితే 2030 నాటికి ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో ప్రపంచంలోనే భారత్ నెంబర్ వన్‌గా నిలుస్తుంది. అమెరికాలో అమెరికన్ల తలసరి ఆదాయం కంటే భారతీయులు, తెలుగు వారిదే ఎక్కువని చెప్పారు.

# ఏపీలో మొత్తం ఓటర్ల సంఖ్య 4,14,40,447

**మహిళా ఓటర్ల సంఖ్య 2,10,81,814**

**పురుష ఓటర్లు 2,02,88,543**

**వివరాలు వెల్లడించిన ఎపి ఎన్నికల సంఘం**

అమరావతి, జనవరి 6 : ఆంధ్రప్రదేశ్‌లో 2025 జనవరి 1 నాటికి తుది ఓటర్ల జాబితాను ఎన్నికల సంఘం ప్రకటించింది. ఏపీలో మొత్తం ఓటర్ల సంఖ్య 4,14,40,447గా ఉందని ఎన్నికల సంఘం వెల్లడించింది. వారిలో మహిళా ఓటర్ల సంఖ్య 2,10,81,814, పురుష ఓటర్లు 2,02,88,543 మంది ఉన్నారు. సర్వీసు ఓటర్లు 66,690 మంది, థర్డ్ జెండర్ ఓటర్లు 3400 మంది ఉన్నట్లు ఎన్నికల కమిషన్ ప్రకటించింది. 18-19 ఏళ్ల మధ్య వయసున్న ఓటర్లు 5,14,646 మంది ఉన్నారు. రాష్ట్రంలో 46,397 పోలింగ్ కేంద్రాలు ఉన్నట్లు ఎన్నికల సంఘం తెలిపింది. గత ఏడాదితో పోలిస్తే 232 పోలింగ్ కేంద్రాలు పెరిగాయని పేర్కొంది. ఏపీలో తుది ఓటర్ల జాబితాను ప్రకటించింది రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి.. ఆ తుది జాబితా ప్రకారం ఏపీలో మొత్తం ఓటర్ల సంఖ్య 4,14,40,447కు పెరిగింది.. అందులో పురుష ఓటర్ల సంఖ్య 2,03,52,816గా ఉండగా.. మహిళా ఓటర్ల సంఖ్య 2,10,84,231గా ఉంది.. ఇక, థర్డ్ జెండర్ ఓటర్ల సంఖ్య 3400గా ప్రకటించింది ఈసీ.. వెలగపూడి చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ కార్యాలయం నుంచి ఈ జాబితాను విడుదల చేశారు.. గతంలో పోలిస్తే పోలింగ్ స్టేషన్ల సంఖ్య 46,165 నుండి 46,397కి పెరిగింది. ముసాయిదా ఓటర్ల జాబితాలు గత ఏడాది అక్టోబర్ 29వ తేదీన ప్రచురించబడ్డాయి.. అయితే, అభ్యంతరాలను 28 నవంబర్ 2024 వరకు స్వీకరించామని.. అభ్యంతరాలకు పరిష్కారం చూపి, కొత్త ఓటర్లను చేర్చిన తర్వాత తుది ఓటర్ల జాబితాలు 6 జనవరి 2025న ప్రచురించినట్టు ఈసీ పేర్కొంది.. దీంతో.. గతంలో 2,02,83,021 ఉన్న పురుష ఓటర్ల సంఖ్య 2,02,88,543కి పెరగగా.. మహిళా ఓటర్ల సంఖ్య 2,10,67,377 నుంచి 2,10,81,814 చేరింది.. ఇక థర్డ్ జెండర్ ఓట్లు 3,394 నుంచి 3,400కి పెరగగా.. మొత్తం ఓటర్ల సంఖ్య 4,13,53,792 నుంచి 4,13,73,757 పెరిగినట్టు ఈసీ పేర్కొంది.. సర్వీస్‌లో ఉన్న పురుష ఓటర్లు 64,273.. మహిళా ఓటర్లు 2,417.. ఇతర సర్వీసుల్లో ఉన్న ఓటర్లలో పురుషులు 2,03,52,816 మంది.. మహిళా ఓటర్లు 2,10,84,231.. థర్డ్ జెండర్ 3,400గా ఉండడంతో.. మొత్తం ఓటర్ల సంఖ్య 4,14,20,935 నుంచి 4,14,40,447కి పెరిగినట్టు ఏపీ ఎన్నికల కమిషన్ స్పష్టం చేసింది ..

# ఢిల్లీ సిఎం అతిషీపై అనుచిత వ్యాఖ్యలు

**మీడియా ముందు భోరున విలపించిన అతిషి**



న్యూఢిల్లీ,జనవరి 6 : ఢిల్లీ సీఎం అతిశీ మీడియా ముందే భోరున విలపించారు. మాజీ ఎంపీ, కల్కాజీ అసెంబ్లీ బీజేపీ అభ్యర్థి రమేష్ బిధూరి తన తండ్రిపై చేసిన అనుచిత వ్యాఖ్యలపై సోమవారం ఆమె స్పందించారు. రమేష్ బిధూరి వ్యాఖ్యలపై అతిశీ మీడియాతో మాట్లాడుతూ.. నా తండ్రిని బీజేపీ నేత

ఘోరంగా అవమానించాడని కన్నీరు పెట్టుకున్నారు. రాజకీయాల కోసం బీజేపీ నేతలు దిగజారి పోతున్నారని.. రమేష్ బిధూరి వ్యాఖ్యలే ఇందుకు నిదర్శనమని ధ్వజమెత్తారు.నా తండ్రి తన జీవితమంతా ఉపాధ్యాయుడిగా పని చేసి.. ఎంతోమంది పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలకు చెందిన పిల్లలకు విద్య నేర్పించారనే విషయం రమేష్ బిధూరికి చెప్పాలనుకుంటున్నా. ఇప్పుడు నా తండ్రికి 80 సంవత్సరాలు. రాజకీయాల కోసం 80 ఏళ్ల వృద్ధుడిని రమేష్ బిధూరి దుర్భాషలాడాడు. ఈ దేశంలో రాజకీయాలు ఇంత దిగజారిపోతాయని నేను ఎప్పుడూ అనుకోలేదు' అంటూ అతిశీ ఎమోషనల్ అయ్యారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో అతిశీ కల్కాజీ అసెంబ్లీ స్థానం నుండి బరిలోకి దిగుతోన్న విషయం తెలిసిందే. అతిశీకి పోటీగా కల్కాజీ నుంచి రమేష్ బిధూరి బీజేపీ అభ్యర్థిగా పోటీకి నిలబడ్డారు. ఈ క్రమంలోనే రమేష్ బిధూరి కల్కాజీలో ప్రచారం నిర్వహిస్తూ అతిశీపై అనుచిత వ్యాఖ్యలు చేశారు. ఇప్పటి వరకు అతిశీ మ్లర్గ÷నాగా ఉన్న ఆమె.. ఇప్పుడు అతిషి ఇప్పుడు సింగ్?గా మారిందని.. రాజకీయాల కోసం అతిశీ తన తండ్రిని కూడా మార్చేసిందని.. ఇది ఆమ్ ఆద్మీ పార్టీ లక్షణాన్ని ప్రతిబింబిస్తోందని రమేష్ బిధూరి వ్యక్తిగత విమర్శలు చేశారు. అంతేకాకుండా.. 2001లో భారత పార్లమెంట్?పై దాడికి పాల్పడిన ఉగ్రవాది అఫ్జల్ గురును క్షమించాలని ఆమె తల్లిదండ్రులు క్షమాభిక్ష పిటిషన్‌ను సమర్పించారని ఆయన ఆరోపించారు. అతిశీ కంటే ముందుగా రమేష్ బిధూరి కాంగ్రెస్ అగ్రనేత ప్రియాంక గాంధీపైన ఇలాగే అనుచిత వ్యాఖ్యలు చేశారు. తనను ఎన్నికల్లో గెలిపిస్తే.. కల్కాజీలో రోడ్లను ప్రియాంక గాంధీ బుగ్గల్లా నున్నగా చేస్తానని షాకింగ్ కామెంట్స్ చేశారు. రాజకీయ లబ్ది కోసం మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తోన్న రమేష్ బిధూరిపై సర్వత్రా విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.

# తమిళనాడు అసెంబ్లీ నుంచి గవర్నర్ వాకౌట్

**చెన్నై, జనవరి 6 :** తమిళనాడు గవర్నర్ ఆర్ఎన్ రవి అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. జాతీయ గీతాన్ని అవమానించినట్లు ఆరోపించారు. అసెంబ్లీ సమావేశాల తొలి రోజు సంప్రదాయంగా సభ నుద్దేశించి ప్రసంగించేందుకు ఆయన నిరాకరించి వెళ్లిపోయారు. ఆ రాష్ట్రంలో శీతాకాల అసెంబ్లీ సమావేశాలు సోమవారం ప్రారంభమయ్యాయి. సంప్రదాయం ప్రకారం సభ సమావేశమైనప్పుడు రాష్ట్ర గీతం తమిళ్ థాయ్ వాల్తు, సభ ముగిసిన తర్వాత చివరలో జాతీయ గీతం ఆలపిస్తారు. అయితే ఈ నిబంధన మార్చాలని గవర్నర్ రవి డిమాండ్ చేశారు. సభ ప్రారంభంలో కూడా జాతీయ గీతం ఆలపించాలని సభా నాయకుడైన సీఎం స్టాలిన్, స్పీకర్ ఎం అప్పావును కోరారు. వారు నిరాకరించడంతో గవర్నర్ రవి సభ నుంచి వాకౌట్ చేశారు. ఈ నేపథ్యంలో గవర్నర్ చదవాల్సిన సంప్రదాయ ప్రసంగాన్ని స్పీకర్ ఎం అప్పావు చదివి వినిపించారు. కాగా, అసెంబ్లీ నుంచి గవర్నర్ రవి వాకౌట్‌పై రాజ్‌భవన్ ఒక ప్రకటన విడుదల చేసింది. తమిళనాడు అసెంబ్లీలో భారత రాజ్యాంగం, జాతీయ గీతాన్ని మరోసారి అవమానించినట్లు ఆరోపించింది. 'జాతీయ గీతాన్ని గౌరవించడం మన రాజ్యాంగంలో పొందుపరిచిన మొదటి ప్రాథమిక విధి. అన్ని రాష్ట్రాల శాసనసభల ప్రారంభం, చివరిలో జాతీయ గీతాన్ని పాడతారు. ఇవాళ తమిళనాడు అసెంబ్లీ ప్రారంభంలో తమిళ గీతం మాత్రమే పాడారు. జాతీయ గీతం కూడా పాడాలన్న గవర్నర్ విన్నపాన్ని నిరాకరించారు. ఈ నేపథ్యంలో రాజ్యాంగాన్ని, జాతీయతను అగౌరవపరిచే విషయంలో గవర్నర్ తీవ్ర ఆందోళన చెంది సభ నుంచి వెళ్లిపోయారు' అని పేర్కొంది. మరోవైపు గత ఏడాది ఫిబ్రవరిలో కూడా గవర్నర్ రవి అసెంబ్లీ నుంచి వాకౌట్ చేశారు. ప్రసంగం ప్రతి పెద్దగా ఉందని ఆరోపించారు. అలాగే బీఆర్ అంబేద్కర్, పెరియార్, సీఎన్ అన్నాదురై పేర్లతో పాటు 'ద్రావిడియన్ మోడల్' అనే పదం, శాంతిభద్రతలకు సంబంధించిన ప్రసంగంలోని భాగాలను చదవడానికి ఆయన నిరాకరించి సభ నుంచి వెళ్లిపోయారు.

# మెటానిమో వైరస్ కేసులతో ఎపి అప్రమత్తం

**వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్**

అమరావతి,జనవరి 6 : కర్ణాటక, గుజరాత్‌లో హ్యూమన్ మెటానిమో వైరస్ కేసులు బయటపడిన నేపథ్యంలో అప్రమత్తమైనట్లు ఏపీ వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ తెలిపారు. రాష్టాన్రికి వైరస్ వల్ల ఎలాంటి ముప్పు లేదని ఇప్పటికే ఐసీఎంఆర్ ప్రకటించిందని స్పష్టం చేశారు. నూతన వైరస్‌పై వైద్యాధికారులతో సమీక్ష నిర్వహించినట్లు చెప్పారు. కావాల్సిన వైద్య పరికరాలను సిద్ధం చేసుకుంటున్నట్లు తెలిపారు. 'పరీక్షలు నిర్వహించేందుకు ల్యాబ్‌లను కూడా సిద్ధంగా ఉంచాం. యాంటీ డ్రగ్ డోస్ మందులను సిద్ధం చేస్తున్నాం. రాష్ట్రంలో నూతన ప్రొటోకాల్ అమలు చేస్తున్నాం' అని మంత్రి వెల్లడించారు.

## పేర్ని నాని కేసులో 8 వరకు ఆంక్షలు అమలు

అమరావతి, జనవరి 6 : రేషన్ బియ్యం మాయం వ్యవహారంలో వైకాపా నేత, మాజీ మంత్రి పేర్ని నాని దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్‌పై హైకోర్టులో విచారణ జరిగింది. పేర్నినానిపై ఎలాంటి కఠిన చర్యలు తీసుకోవద్దంటూ గతంలో జారీ చేసిన మధ్యంతర ఉత్తర్వులను 8వ తేదీ వరకు పొడిగించింది. పిటిషన్‌పై తదుపరి విచారణను 7వ తేదీకి వాయిదా వేసింది. రేషన్ బియ్యం మాయం కేసులో పేర్ని నానిని ఏ6గా చేరుస్తూ మచిలీపట్నం తాలూకా పీఎస్‌లో పోలీసులు కేసు నమోదు చేశారు. నాని ఆదేశాల మేరకే లావాదేవీలు జరిగినట్లు ఆరోపణలు ఉన్నాయి. కేసు నమోదైన నేపథ్యంలో ఆయన పరారీలో ఉన్నారు.

ప్రతి అక్షరం - ప్రజల కోసం
రోమింగ్ న్యూస్
తెలుగు దినపత్రిక
మంగళవారం
7 జనవరి
2025



# భారతీయ ఆటగాళ్లపై ప్లేస్‌పై సర్వత్రా చర్చ

**ప్రతిష్ఠాత్మక ఛాంపియన్స్ ట్రోఫీ కి సమయం ముంచుకొ స్తోంది. ఈ టోర్నమెంట్ లో భారత్ తన అన్ని మ్యాచ్‌లను దుబాయ్‌లో ఆడనుంది. ఫిబ్రవరి 19 నుంచి ఈ పోటీలు ప్రారంభం కానుండగా, మొత్తం ఎనిమిది జట్లు కప్ కోసం పోటీపడుతున్నాయి. భారత్ గ్రూప్‌లో న్యూజిలాండ్, పాకిస్థాన్, బంగ్లాదేశ్ జట్లు ఉన్నాయి. ఫిబ్రవరి 20న బంగ్లాదేశ్‌తో భారత్ తొలి మ్యాచ్ ఆడనుంది. దీని తర్వాత ఫిబ్రవరి 23న హైవోల్టేజ్ ఇండియా పాకిస్థాన్ మ్యాచ్, ఆ తర్వాత మార్చి 2న న్యూజిలాండ్‌తో చివరి లీగ్ మ్యాచ్ జరగనుంది. అయితే ఈ టోర్నీలో భారత జట్టులో ఎవరెవరు ఉంటారన్న దానిపై పుకార్లు షికార్లు చేస్తున్నాయి.**



ఛాంపియన్స్ ట్రోఫీ కెప్టెన్ రోహిత్ శర్మనే అనడంలో ఎలాంటి సందేహం లేదు. ఎందుకంటే టీ20 ప్రపంచకప్ తర్వాత రోహిత్ శర్మ కెప్టెన్సీ ఖరారైంది. ఛాంపియన్స్ ట్రోఫీ, ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్స్‌ను అతని నేతృత్వంలోనే ఆడనున్నట్లు ప్రకటించారు. కానీ టెస్టుల్లో వెనకబడిన భారత్ ఇప్పుడు క్వాలిఫై అవుతుందా లేదా అన్నది సందిగ్ధంలో పడింది. ఇదిలా ఉంటే ఛాంపియన్స్ ట్రోఫీకి జట్టును ఎలా ఎంపిక చేస్తారనే దానిపై ఆరా తీస్తున్నారు. రోహిత్ శర్మ తో పాటు విరాట్ కోహ్లి, రిషబ్ పంత్, రవీంద్ర జడేజా, హార్దిక్ పాండ్యా, జస్ప్రీత్ బుమ్రా జట్టులో ఉండటం దాదాపు ఖాయం. అయితే ఈ టోర్నీ కోసం ఒకరి పేరు బాగా వినిపిస్తోంది సాగుతోంది. అతనే శ్రేయాస్ అయ్యర్.. గత కొన్ని రోజులుగా ఈ ఆటగాడు టీమిండియాలో లేడు. భారత జట్టులో రీ ఎంట్రీ ఇచ్చేందుకు శ్రేయస్ దేశవాళీ క్రికెట్ ఆడుతున్నాడు. వచ్చిన అవకాశాలన్నింటినీ సద్వినియోగం చేసుకుంటూ భారీగా పరుగులు సాధిస్తున్నాడు. ఇప్పుడు విజయ్ హజారే ట్రోఫీలోనూ సెంచరీ తో మెరిశాడు. కాగ ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు టీమిండియా ఇంగ్లండ్‌తో టీ20, వన్డే సిరీస్‌లు ఆడనుంది. ఒకవేళ ఈ సిరీస్‌లో శ్రేయస్ ఎంపికైతే ఛాంపియన్స్ ట్రోఫీ కూడా ఆడుతాడనడంలో ఎలాంటి సందేహం లేదు. విజయ్ హజారే ట్రోఫీలో పుదుచ్చేరిపై శ్రేయాస్ అయ్యర్ 133 బంతుల్లో 137 పరుగులు చేసి నాటౌట్ గా నిలిచాడు. ఇందులో 16 ఫోర్లు, 4 సిక్సర్లు ఉన్నాయి. స్పోర్ట్‌స్టాక్ నివేదిక ప్రకారం, ఛాంపియన్స్ ట్రోఫీ 2025 కోసం జట్టును ప్రకటించడానికి చివరి తేదీ జనవరి 12. అయితే బీసీసీఐ సెలక్షన్ కమిటీ ఒకరోజు ముందుగా అంటే జనవరి 11న భారత జట్టును ప్రకటించే అవకాశం ఉంది. ఎనిమిదేళ్ల విరామం తర్వాత ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ జరుగుతోంది. గత 2017 ఎడిషన్‌లో ఫైనల్‌లో భారత్‌పై పాకిస్తాన్ విజయం సాధించింది.



# టెస్టుల్లో '2 టైర్' విధానం..

## ఆ దిశగా ఐసీసీ ఛైర్మన్ జై షా అడుగులు!

ఆస్ట్రేలియా, భారత్ జట్ల మధ్య జరిగిన టెస్టు సిరీస్‌కు విపరీతమైన ప్రేక్షకాదరణ లభించింది. మెల్‌బోర్న్, సిడ్నీల్లో రికార్డు స్థాయిలో ఆటను మ్యాచ్‌ను వీక్షించేందుకు వచ్చారు. ఈ క్రమంలోనే భారత మాజీ క్రికెటర్ రవిశాస్త్రి టెస్టుల్లో 'రెండంచెల' విధానం తీసుకురావాలని వ్యాఖ్యానించిన సంగతి తెలిసిందే. అత్యుత్తమ జట్లు తరచూ తలపడుతూ ఉండాలని.. అప్పుడు టెస్టులకు మరింత ఆదరణ దక్కడం ఖాయమని రవిశాస్త్రి వెల్లడించాడు. ఇప్పుడు ఐసీసీ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన జై షా కూడా ఈ విధానంపై ఆసక్తిగా ఉన్నట్లు కథనాలు వస్తున్నాయి. భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్ బోర్డులతో జైషా సమావేశం నిర్వహించే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్‌గా ఇప్పుడున్న విధానంపై మాజీ క్రికెటర్లు పలువురు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. కొన్ని దేశాలు తక్కువ మ్యాచ్‌లు ఆడినా ఫైనల్‌కు వస్తున్నాయని.. అన్ని టీమ్‌లకు సమానంగా టెస్టులను నిర్వహించాలని సూచిస్తున్నారు.

### ఏంటీ 2-టైర్ విధానం..

టూ-టైర్ విధానంలో ప్రదర్శనాపరంగా అత్యుత్తమ జట్లు భారత్, ఆస్ట్రేలియా, ఇంగ్లండ్, దక్షిణాఫ్రికా, న్యూజిలాండ్, శ్రీలంక, పాకిస్థాన్ తరచూ ఎక్కువ టెస్టులను ఆడాలి. ఇప్పుడు సంవత్సరానికి ఒక్కోసారి మాత్రమే తమ దేశాల్లో ప్రత్యర్థులతో తలపడుతున్నాయి. అలా కాకుండా తొలి దశలో ఈ ఆరేడు టీమ్‌లు ఒకదానితో మరొకటి ఎక్కువ మ్యాచ్‌లను ఆడతాయి. ఇక రెండో టైర్‌లో మిగిలిన టీమ్‌లు బంగ్లాదేశ్, వెస్టిండీస్, జింబాబ్వే, ఐర్లాండ్ వంటి టీమ్‌లు తమలో తాము తలపడాలి. ఇక్కడ అత్యుత్తమ ప్రదర్శన చేసిన ఒకటి లేదా రెండు జట్లకు మాత్రమే టైర్ -1 విభాగంలో చోటు కల్పించే అవకాశం ఉంది.


### ఇక మా మ్యాచ్‌లు ఎవరు చూస్తారు?

అయితే, టెస్టుల్లో టూ టైర్ విధానంపై 2016లోనే చిన్న జట్ల బోర్డుల నుంచి విముఖత వ్యక్తమైంది. ఇలా చేస్తే తమ క్రికెట్‌కు ఆదరణ తగ్గిపోతుందని.. పెద్ద జట్లతో ఆడినప్పుడే ప్రేక్షకులు వచ్చేందుకు ఆసక్తి చూపిస్తారనేది ఆయా బోర్డుల వాదన. అప్పుడు బీసీసీఐ అధ్యక్షుడిగా ఉన్న అనురాగ్ ఠాకూర్ కూడా ఈ విధానాన్ని వ్యతిరేకించారు. "చిన్న దేశాల క్రికెట్‌ను కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉంది. ఆర్థికంగానూ వారికి చాలా నష్టం కలుగుతుంది. ఆయా జట్లను జాగ్రత్తగా చూసుకోవాల్సిన అవసరం ఉందనేది బీసీసీఐ అభిప్రాయం. అందుకే, ఈ విధానంపై నిర్ణయం తీసుకొనే ముందు చిన్న జట్లను సంప్రదించాలి. వారికి నష్టం లేకుండా చూడాల్సిన బాధ్యత ఐసీసీపై ఉంది" అని ఠాకూర్ వెల్లడించారు. ఇప్పుడు ఐసీసీ ఛైర్మన్‌గా జైషా రావడంతో బీసీసీఐ ఎలాంటి అభ్యంతరాలు చెప్పకపోవచ్చని క్రికెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

# ద్రవిడ్ కోచ్ ఉన్నప్పుడే టీమిండియా మెరుగైన ప్రదర్శన

## మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్

రాహుల్ ద్రవిడ్ కోచ్ ఉన్నప్పుడే టీమిండియా మెరుగైన ప్రదర్శన చేసిందని మాజీ స్పిన్నర్ హర్భజన్ సింగ్ అన్నాడు. గౌతమ్ గంభీర్ హెడ్ కోచ్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత టీమిండియా ప్రదర్శన ఆందోళనకరంగా మారిందని అభిప్రాయపడ్డాడు. ఆస్ట్రేలియా పర్యటనలో టీమిండియా దారుణంగా విఫలమైన విషయం తెలిసిందే. ఐదు టెస్టుల బోర్డర్ గవాస్కర్ ట్రోఫీని ఆసీస్ 3-1తో గెలచుకుంది. ఈ గెలుపుతో డబ్ల్యూటీసీ 2025 ఫైనల్ బెర్త్‌ను కూడా దక్కించుకుంది. మరోవైపు భారత్ ఘోర పరాజయంతో డబ్ల్యూటీసీ ఫైనల్ అవకాశాలను గల్లంతు చేసుకుంది. టీమిండియా ప్రదర్శనపై తన యూట్యూబ్ ఛానెల్ వేదికగా మాట్లాడిన హర్భజన్ సింగ్ ఘాటు వ్యాఖ్యలు చేశాడు. టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ పేరు ప్రస్తావించకుండా విమర్శలు గుప్పించిన హర్భజన్ సింగ్.. సీనియర్ బ్యాటర్లు అయిన రోహిత్ శర్మ, కోహ్లీలకు కూడా చురకలంటించాడు. 'రాహుల్ ద్రవిడ్ హెడ్ కోచ్‌గా ఉన్నప్పుడే టీమిండియా మెరుగ్గా ఆడింది. సొంతగడ్డపై ఇంగ్లండ్‌తో టెస్ట్ సిరీస్ గెలిచాం. ఆ తర్వాత టీ20 ప్రపంచకప్ 2024 సాధించాం. కానీ ఆ తర్వాత ఆకస్మాత్తుగా భారత జట్టుకు ఏమైందో నాకు అర్థం కావడం లేదు. గత ఆరు నెలల్లో శ్రీలంక చేతిలో వన్డే సిరీస్ కోల్పోయాం. న్యూజిలాండ్‌తో సొంతగడ్డపై వైట్‌వాష్‌కు గురయ్యాం. తాజాగా ఆస్ట్రేలియా చేతిలో 3-1తో సిరీస్ కోల్పోయాం. ఒక్కసారిగా పతనమైనట్లు అనిపిస్తోంది.



# బుమ్రానే అత్యంత క్లిష్టమైన బౌలర్..

## మాకు పీడకల మిగిల్చేవాడే : ఖవాజా



ఐదు టెస్టుల బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో భారత స్టార్ పేసర్ జస్ప్రీత్ బుమ్రా 32 వికెట్లు తీశాడు. అయితే, సిడ్నీ టెస్టు వేదికగా ఆఖరి మ్యాచ్ రెండో ఇన్నింగ్స్‌లో మాత్రం బౌలింగ్ చేయలేదు. వెన్ను నొప్పి కారణంగా బుమ్రా డగౌట్‌కే పరిమితమయ్యాడు. దీంతో భారత్ నిర్దేశించిన 162 పరుగుల టార్గెట్‌కు ఆసీస్ 4 వికెట్లను కోల్పోయింది. ప్రసిధ్ కృష్ణ 3, సిరాజ్ ఒక వికెట్ తీశారు. బుమ్రా లేకపోవడంతో ఆస్ట్రేలియా బ్యాటర్లు స్వేచ్ఛగా బ్యాటింగ్ చేశారు. మొదటి నాలుగు టెస్టుల్లో ఇబ్బందిపడిన ఉస్మాన్ ఖవాజా కూడా సిడ్నీ టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో 41 పరుగులు చేశాడు. బుమ్రా బౌలింగ్ చేయడం లేదని తెలిసి తమ జట్టు సంతోషపడిందని ఇప్పటికే ట్రావిస్ హెడ్ వెల్లడించిన సంగతి తెలిసిందే. ఖవాజా కూడా బుమ్రా ఉండుంటే తమకు పీడకల మిగిల్చేవాడేనని వ్యాఖ్యానించాడు. 'నేను ఈ సిరీస్‌లో ఒక్కసారి మినహా బుమ్రా బౌలింగ్‌లోనే ఔటయ్యా. అదెంతో సిగ్గుగా అనిపించింది. అయితే, కీలకమైన ఐదో టెస్టు రెండో ఇన్నింగ్స్‌లో బుమ్రా బౌలింగ్‌కు రాలేదు. అందుకు దేవుడికి ధన్యవాదాలు చెబుతాం. ఒకవేళ అతడు బౌలింగ్‌కు వచ్చి ఉంటే మాకు పీడకలే మిగిల్చేవాడు. సిడ్నీ పిచ్ మీద బుమ్రా బౌలింగ్‌ను ఎదుర్కోవడం అత్యంత ప్రమాదకరం. అతడు మైదానంలో లేకపోవడంతో.. 'హమ్మయ్య.. మనకు అవకాశాలు ఉన్నాయి' అని అనుకున్నాం. నేను ఇప్పటివరకు ఎదుర్కొన్న బౌలర్లలో బుమ్రానే అత్యంత కఠినమైన పేసర్" అని ఖవాజా వెల్లడించాడు.

### తొమ్మిదిసార్లు అతడికే వికెట్..

జస్ప్రీత్ బుమ్రా బౌలింగ్‌కు వచ్చాడంటే ఎంతటి బ్యాటర్‌కైనా వణుకు పుట్టాల్సిందే. బోర్డర్ - గావస్కర్ ట్రోఫీలో ఐదు టెస్టుల్లో ఉస్మాన్ ఖవాజా 10 ఇన్నింగ్స్‌లు ఆడాడు. అందులో తొమ్మిదిసార్లు బుమ్రా బౌలింగ్‌లోనే ఔట్ కావడం గమనార్హం. ఆ పదోసారి కూడా బుమ్రా బౌలింగ్ చేయకపోవడంతోనే.. సిరాజ్‌కు దొరికిపోయాడు. ఈ సిరీస్‌లో ఖవాజా 20.44 సగటుతో 184 పరుగులు మాత్రమే చేశాడు.

### ఇంగ్లండ్‌తో సిరీస్.. బుమ్రాకు విశ్రాంతి?

ఇంగ్లండ్‌తో స్వదేశంలో భారత్ వన్డే, టీ20 సిరీస్‌ను ఆడనుంది. ఛాంపియన్స్ ట్రోఫీకి ముందు భారత్ ఆడే వన్డే సిరీస్ అదే. వెన్ను నొప్పితో బాధపడుతున్న బుమ్రాకు విశ్రాంతి ఇచ్చేయోచనలో మేనేజ్‌మెంట్ ఉన్నట్లు తెలుస్తోంది. ఛాంపియన్స్ ట్రోఫీకి సిద్ధమయ్యేలా ప్రణాళికలు సిద్ధం చేసినట్లు సమాచారం. అయితే, అతడి గాయం తీవ్రతపై బీసీసీఐ అధికారికంగా ఎలాంటి ప్రకటన చేయలేదు.



# ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ 2025-27

## టీమ్‌ఇండియా షెడ్యూల్ ఇదే

వరుసగా మూడోసారి ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ ఫైనల్ చేరాలకున్న టీమ్‌ఇండియాకు కంగారులు షాకిచ్చారు. బోర్డర్ గావస్కర్ ట్రోఫీ సిరీస్‌ను భారత్ 1-3తో చేజార్చుకుంది. దీంతో టీమ్‌ఇండియా 2023-25 డబ్ల్యూటీసీ ఫైనల్ రేసు నుంచి అధికారికంగా నిష్క్రమించగా.. ఆస్ట్రేలియా తుది పోరుకు అర్హత సాధించింది. జూన్ 11 నుంచి ఇంగ్లాండ్‌లోని లార్డ్స్ మైదానంలో దక్షిణాఫ్రికా, ఆసీస్ మధ్య ఫైనల్ జరగనుంది. ఇక, ఈ ఏడాది జూన్‌లోనే ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్ 2025-27 ప్రారంభంకానుంది. ఈ నేపథ్యంలో వచ్చే డబ్ల్యూటీసీలో టీమ్‌ఇండియా మ్యాచ్‌ల షెడ్యూల్ వివరాలు బయటికి వచ్చాయి. ఇందులో భారత్ మొత్తం 18 టెస్టులు ఆడనుంది. స్వదేశంలో 9, విదేశీ గడ్డపై 9 టెస్టుల్లో తలపడనుంది. ఇంగ్లాండ్‌తో 5, వెస్టిండీస్‌తో 2, సౌతాఫ్రికాతో 2, శ్రీలంకతో 2, న్యూజిలాండ్‌తో 2, ఆస్ట్రేలియాతో 5 టెస్టులు ఆడనుంది. ఈ ఏడాది జూన్‌లో ఇంగ్లాండ్ పర్యటనతో టీమ్‌ఇండియా ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ మొదలవుతుంది. 2027 జనవరి-ఫిబ్రవరిలో స్వదేశంలో జరిగే బోర్డర్-గావస్కర్ ట్రోఫీ సిరీస్‌తో భారత జట్టు మ్యాచ్‌లు ముగుస్తాయి.

### డబ్ల్యూటీసీ 2025-27.. టీమ్‌ఇండియా షెడ్యూల్

- టీమ్‌ఇండియా ఇంగ్లాండ్ టూర్: 5 టెస్టులు, జూన్-ఆగస్టు 2025
- వెస్టిండీస్ భారత పర్యటన: 2 టెస్టులు, అక్టోబర్ 2025
- దక్షిణాఫ్రికా భారత పర్యటన: 2 టెస్టులు, నవంబర్-డిసెంబర్ 2025
- టీమ్‌ఇండియా శ్రీలంక టూర్: 2 టెస్టులు, ఆగస్టు 2026
- టీమ్‌ఇండియా న్యూజిలాండ్ టూర్ : 2 టెస్టులు, అక్టోబర్-డిసెంబర్ 2026
- ఆస్ట్రేలియా భారత పర్యటన: 5 టెస్టులు, జనవరి-ఫిబ్రవరి 2027



# ఇంగ్లండ్ జట్టుతో టీమిండియా టీ20 సిరీస్

## శాంసన్, వన్డే జట్టు నుంచి తప్పుకునే అవకాశం

టీమిండియా ప్రస్తుతం ఇంగ్లండ్ జట్టులో పరిమిత ఓవర్ల సిరీస్ ఆడేందుకు సిద్ధమవుతోంది. జనవరి 22 నుంచి ఈ సిరీస్ మొదలుకానుంది. ముందుగా టీ20 సిరీస్‌లో ఇరుజట్లు తలపడనున్నాయి. అయితే, టీ20 సిరీస్ ఆడనున్న శాంసన్, వన్డే జట్టు నుంచి తప్పుకునే అవకాశం ఉంది. ఇదే జరిగితే, ఛాంపియన్స్ ట్రోపీ ఆడే అవకాశాలు కూడా తగ్గిపోయినట్లేనని తెలుస్తోంది. కానీ, సంజూ శాంసన్ అభిమానులకు ఖచ్చితంగా షాక్ ఉండనుంది. నిజానికి గతేడాది టీ20 ఇంటర్నేషనల్‌లో నిలకడగా రాణిస్తున్న శాంసన్‌కు వన్డే జట్టులో చోటు దక్కేలా కనిపించడం లేదు. ఇటీవలి నివేదికల ప్రకారం, ఇంగ్లండ్‌తో జరిగే ఐదు మ్యాచ్‌ల టీ20 సిరీస్‌కు భారత జట్టులో శాంసన్ స్థానం ఫిక్స్ అయింది. అయితే, అతను వన్డే సిరీస్ నుంచి తప్పించే ఛాన్స్ ఉంది. ఇంగ్లండ్‌తో జరిగే వన్డే సిరీస్‌లో శాంసన్ ఆడకపోతే.. ఛాంపియన్స్ ట్రోఫీలో ఆడడం కష్టమే. ప్రస్తుతం ఇంగ్లండ్‌తో వన్డే సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీకి రిషబ్ పంత్ సెలక్టర్ల మొదటి ఎంపికగా మారింది. వన్డే జట్టులో శాంసన్ ఎంపిక కాకపోవడానికి ప్రధాన కారణం అతను విజయ్ హజారే ట్రోఫీలో ఆడకపోవడం. నిజానికి, కేరళ తరపున సయ్యద్ ముస్తాక్ అలీ ట్రోఫీ ఆడిన తర్వాత, విజయ్ హజారే ట్రోఫీ కోసం శాంసన్ జట్టులో ఎంపిక కాలేదు. టోర్నీ ప్రారంభానికి ముందు వాయనాడ్‌లో జరిగిన మూడు రోజుల శిక్షణా శిబిరానికి శాంసన్ హాజరుకాలేదు. దీంతో అతడిని జట్టులోకి తీసుకోకూడదని బోర్డు నిర్ణయించింది. అయితే ఇలాంటి పరిస్థితి ఉన్నప్పటికీ బోర్డు అతని ప్రకటనను పూర్తిగా విస్మరించింది. ఏది ఏమైనా కేరళ జట్టు టోర్నీలో గ్రూప్ స్టేజ్ దాటి వెళ్లలేక పోవడంతో ఇప్పుడు ఇంగ్లండ్ సిరీస్‌కు ముందు ఎలాంటి క్రికెట్ ఆడాలనే ఆశ కూడా శాంసన్ కు మిగలడం లేదు. టీ-20 సిరీస్‌లో శాంసన్ చాలా బాగా రాణిస్తే, బహుశా అతనికి అవకాశం ఉండవచ్చు. కానీ, ప్రస్తుత అప్‌డేట్‌ల ప్రకారం, శాంసన్స్ వన్డే క్రికెట్‌లో మరోసారి నిరాశ చెందాల్సి ఉంటుంది.

## బుట్ట బొమ్మ ఈ సారి పక్కా ప్లానింగ్ తో..!

బుట్ట బొమ్మ పూజా హెగ్డేని టాలీవుడ్ దూరం పెట్టినా కూడా మొన్నటిదాకా ఒకటి రెండు అవకాశాలతో సరిపెట్టుకున్న అమ్మడు ఇప్పుడు ఏకంగా ఐదారు సినిమాలతో బిజీ బిజీగా మారింది. బాలీవుడ్ లో షాహిద్ కపూర్ తో దేవా సినిమా చేస్తున్న అమ్మడు ఆ సినిమా తర్వాత రెండు ఆఫర్లను పట్టేసింది. ఇక కోలీవుడ్ లో దళపతి విజయ్ సినిమాతో పాటుగా సూర్య రెట్రోలో కూడా నటిస్తుంది. ఈ సినిమాలతో అక్కడ కూడా మళ్లీ తిరిగి ఫాం లోకి రావాలని చూస్తుంది అమ్మడు. పూజా హెగ్దే ఈసారి పక్కా ప్లానింగ్ తో సినిమాలు చేస్తుందని అనిపిస్తుంది. ఒకప్పుడు గ్లామర్ కే ప్రాధాన్యత ఇస్తూ సినిమాలు చేసిన అమ్మడు ఇప్పుడు నటనా ప్రాధాన్యత ఉన్న పాత్రలను కూడా చేయాలని భావిస్తుంది. ఈ క్రమంలో బుట్ట బొమ్మ పూజా హెగ్దే తన సినిమాల అవకాశాల గురించి రీసెంట్ గా మాట్లాడింది. తన కెరీర్ సంతృప్తికరంగా ఉందని అంటున్న అమ్మడు. పాత్రల ఎంపిక కాదు అందులో జీవించడం ముఖ్యమని అంటుంది. అంతేకాదు ప్రొఫెషనల్ గా ఎప్పటికప్పుడు కొత్త విషయాలను నేర్చుకుంటూ ఉన్నా అంటుంది పూజా.

సినిమాలో పూజా హెగ్దే ఉంది అంటే గ్లామర్ షో తప్పనిసరి అని ఫిక్స్ అయ్యారు ఆడియన్స్. అలాంటిది అమ్మడు పాత్ర ప్రాధాన్యత ఉంటేనే గ్లామర్ షో చేస్తానని అంటుంది. అది కొంతమేరకు మంచిదే అయినా అమ్మడి థై షోకి సెపరేట్ ఫ్యాన్స్ ఉన్నారు కాబట్టి వాళ్లని నిరాశ పరచకుండా ఉంటే బెటర్ అని చెప్పొచ్చు. తెలుగులో ఒకటి రెండు సినిమాల డిస్కషన్స్ జరుగుతున్నాయని తెలుస్తున్నా వాటిలో ఏది ఫైనల్ అవ్వలేదు.





## దివి అందాల వడ్డన ఎవరి కోసమో?

బిగ్ బాస్ బ్యూటీ, టాలీవుడ్ భామ దివి వద్యాకు ఎలాంటి క్రేజ్ ఉందో అందరికీ తెలిసిందే. అందం, అభినయంతో ఆమె తనకంటూ స్పెషల్ ఫ్యాన్ బేస్ సంపాదించుకుందనే చెప్పాలి. బిగ్ బాస్ హౌస్ లోకి వెళ్లి తన క్రేజ్ ను మరింత పెంచుకుంది. అప్పట్లో మహేష్ బాబు మహర్షి చిత్రంలో ఓ సీన్ లో కనిపించినా.. పెద్దగా ఎవరూ స్పెషల్ గా గుర్తించలేదు. అంతకు ముందు సినిమాల్లో చిన్న చిన్న పాత్రలు, ప్రకటనల్లో సందడి చేసింది దివి. కానీ బిగ్ బాస్ షోతో తర్వాత మాత్రం తెలుగు వారందరికీ బాగా దగ్గరైందని చెప్పాలి. దివి ఫాలోయింగ్ తో పాటు క్రేజ్ కూడా ఓ రేంజ్ లో పెరిగింది. అలా టాలీవుడ్ లో క్రేజీ బ్యూటీగా మారిపోయిన ముద్దుగుమ్మ దివికి వరుసగా మంచి ఆఫర్స్ వస్తున్నాయి. రీసెంట్ గా లంబసింగి మూవీతో హీరోయిన్ గా మారింది దివి. కొన్ని వెబ్ సిరీసులు, వీడియో సాంగ్స్ తో ఆకట్టుకున్న అమ్మడు.. ప్రస్తుతం పలు ఆఫర్స్ తో బిజీ బిజీగా గడుపుతూనే ఉంది. ఇటీవల హరికథ వెబ్ సిరీస్ తో మెప్పించిందనే చెప్పాలి. అదే సమయంలో సరైన బ్రేక్ కోసం వెయిట్ చేస్తోంది ముద్దుగుమ్మ దివి. అయితే ఓవైపు సినిమాలు, వెబ్ సిరీసుల్లో బిజీగా ఉన్న దివి.. మరోవైపు సోషల్ మీడియాలో యమా యాక్టివ్. ఎప్పటికప్పుడు తనకు సంబంధించిన గ్లామరస్ పిక్స్ ను షేర్ చేసే అమ్మడు.. పర్సనల్ లైఫ్ తో పాటు ప్రొఫెషనల్ లైఫ్ కు సంబంధించిన విషయాలు పంచుకుంటూ ఉంటుంది. తాజాగా షేర్ చేసిన పిక్స్ అయితే వేరే లెవెల్. వైట్ కలర్ శారీలో దిగిన ఫోటో షూట్ ను పోస్ట్ చేసిన దివి..



## ట్రోల్స్‌తో డిప్రెషన్స్‌లోకి వెళ్లిపోయా

**- మీనాక్షి చౌదరి**

ప్రస్తుతం తెలుగు, తమిళ భాషల్లో స్టార్ హీరోలతో సినిమాలు చేస్తూ ఫుల్ బిజీగా ఉన్న భామల్లో ఒకరు మీనాక్షి చౌదరి. ఈ బ్యూటీ గతేడాది దళపతి విజయ్‌తో ది గోట్ సినిమాలో మెరిసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత లక్కీ భాస్కర్‌తో బ్లాక్ బస్టర్ హిట్టందుకుంది. అయితే ది గోట్ సినిమా ఈ బ్యూటీ మాత్రం ఆశించిన స్థాయిలో బ్రేక్ ఇవ్వలేకపోయింది. త్వరలోనే అనిల్ రావిపూడి దర్శకత్వంలో వెంకటేశ్ హీరోగా రాబోతున్న సంక్రాంతికి వస్తున్నాం సినిమాతో ప్రేక్షకులకు హాయ్ చెప్పనుంది. ఈ సినిమా జనవరి 14న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో ప్రమోషనల్ ఇంటర్వ్యూలో మీనాక్షి చౌదరి తన లైఫ్‌లో ఎదుర్కొన్న కష్టతరమైన విషయాన్ని ఒకటి షేర్ చేసుకుంది. విజయ్‌తో కలిసి నటించిన ది గోట్ సినిమా విడుదలయ్యాక నా నటనపై ఆన్‌లైన్‌లో చాలా ట్రోల్స్ వచ్చాయి. ఈ ట్రోల్స్‌తో వారంపాటు నేను డిప్రెషన్‌లోకి వెళ్లేలా చేశాయంటూ చెప్పుకొచ్చింది మీనాక్షి చౌదరి. ఇప్పుడీ కామెంట్స్ నెట్టింట వైరల్ అవుతున్నాయి. మీనాక్షి చౌదరి మరోవైపు జాతిరత్నాలు హీరో నవీన్ పొలిశెట్టితో కలిసి అనగనగా ఒక రాజు సినిమాలో ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. ఇటీవలే ఈ మూవీ నుంచి విడుదల చేసిన వెడ్డింగ్ వీడియో నెట్టింట వైరల్ అవుతోంది.

Printed, published and owened by GOTTIPARTHI MADHURI, printed at MADHURI OFFSET PRINTERS H.NO 3-133, BC colony yadagirigutta, dist : Yadadri Buvanagiri pin : 508115, Ts Publictions at Madhuri publications. Editor : GOTTIPARTHI BHASKER. RNA TELTEL /2021/80986